# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 21, ఆగస్టు 2026 | 16 పేజీలు



# ఒక్కడే.. ఒంటి చేత్తో!

## సీపీ సునీల్ దత్ మార్క్ పోలీసింగ్



ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

ముక్కుసూటితనం ఆయన నైజం.. నేరస్తులకు ఆయన పేరే సింహ స్వప్నం.. దగ్గరుండి మరీ మిస్టరీలను ఛేదించడం.. సిబ్బందిని క్రమశిక్షణ బాటలో నడిపించడం.. సమస్య తలెత్తిందని తన దగ్గరకు వచ్చే బాధితులకు చట్ట పరిధిలో సత్వర న్యాయం చేయడం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు రాజీలేని పనితీరుతో తన మార్కు చూపించడం ఇవన్నీ కలిస్తే సీనియర్ ఐపీఎస్ అధికారి సునీల్ దత్. జిల్లా పోలీస్ బాస్ గా రెండున్నర ఏళ్ళు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న ఆయన తన పనితీరుతో పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత

మాట్లాడుతున్నతెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి




4లో...

## భూ భారతి చట్టంతో రైతుల.. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి...
- బేతుపల్లి రెవెన్యూ గ్రామంలో ఇప్పటికే 6 వేల ఎకరాల భూ రీ సర్వే పూర్తి
- రీ సర్వే అనంతరం 30 రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ
- ఆ తర్వాత ఆధార్ తరహాలో భూధార్ కార్డులు
- అక్రమంగా 22ఏ భూముల క్రమబద్ధీకరణకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు
- రాష్ట్రంలో భూ సమస్యలు లేని పరిస్థితి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం
- నారాయణపురంలో రైతులతో ముఖా ముఖి, ప్రత్యేక అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రి

సత్తుపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త

రాష్ట్రంలోని రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే భూభారతి

# కొత్తగూడెం కాంగ్రెస్‌కు జన నాయకుడు.. కరువు

**క్యాడర్‌కు అండగా నిలిచే బలమైన నాయకత్వం కోసం శ్రేణుల ఎదురుచూపు**

**డొల్లగా మారిన నాయకత్వం**

**నీరుగారుతున్న కార్యకర్తల మనోధైర్యం**

**ఇదే పరిస్థితి కొనసాగితే క్యాడర్ చెదిరిపోయే ప్రమాదం..!**

కొత్తగూడెం, ఆగష్టు 20 ప్రభాతవార్త

కొత్తగూడెం కాంగ్రెస్‌కు ఇప్పుడు కావాల్సింది పదవుల నాయకత్వం కాదు... ప్రజల్లో తిరిగే జనాయకత్వం" అనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో బలంగా వినిపిస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా పేరొందిన కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రస్తుతం నాయకత్వ లోటు స్పష్టంగా కనిపిస్తోందనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ప్రజా సమస్యలపై పోరాడే, కార్యకర్తలకు అండగా నిలిచే, పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ముందుకు నడిపించే బలమైన నాయకుడు లేకపోవడంతో కాంగ్రెస్ క్యాడర్‌లో తీవ్ర నిరుత్సా హం నెలకొంది. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ కోసం రాత్రింబవళ్లు శ్రమించిన కార్యకర్తలు, ఇప్పుడు తమ సమస్యల ను వినే నాయకుడు కూడా లేడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకత్వం కాకుండా, ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉండే, కార్యకర్తల కష్టసుఖాల్లో భాగస్వామ్యమయ్యే జనాయకత్వం అవసరమని వారు కోరుతున్నారు.

16వ పేజీలో...





2వ పేజీలో...

## మండలంలో కలెక్టర్ అంకిత్ పర్యటన

**పట్వారి గూడెం పీహెచ్ సి డాక్టర్లపై ఆగ్రహం**

**గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, వార్డెన్లకు షోకాజ్ నోటీసులు**

దమ్మపేట రూరల్ ఆగస్టు 20 ప్రభాతవార్త

# మండలంలో కలెక్టర్ అంకిత్ పర్యటన

### పట్వారి గూడెం పీహెచ్ సి డాక్టర్లపై ఆగ్రహం

### గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, వార్డెన్లకు షోకాజ్ నోటీసులు

**దమ్మపేట రూరల్ ఆగస్టు 20 ప్రభాతవార్త**

మండలంలో అభివృద్ధి, ప్రజా సేవలపై కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ రోగుల వివరాలు, వైద్యుల, సిబ్బంది హాజరు పరిశీలించారు. వైద్య సేవలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రక్త పరీక్ష విభాగాన్ని పరిశీలించిన సందర్భంగా అనాలసిస్ యంత్రం పనిచేయకపోవడాన్ని కలెక్టర్ గమనించారు. అది ఎప్పటినుంచి పని చేయడం లేదా అని సిబ్బందిని ప్రశ్నించారు. సుమారు ఏడాది కాలంగా పనిచేయడం లేదని మరమ్మత్తుల కోసం దరఖాస్తు సమర్పించామని సిబ్బంది వివరించారు. దీనిపై జిల్లా వైద్యాధికారినీ తో కలెక్టర్ ఫోన్లో సంప్రదించారు. మీ ఇంట్లో పరికరం ఏదైనా పని చేయకపోతే ఇలాగే వదిలేస్తారా అని ప్రశ్నించారు. మూడు లక్షల విలువైన వైద్య పరికరం ఏడాదికాలంగా పనిచేయకపోవడం లేదని తెలిసి సకాలంలో ఎందుకు చర్యలు తీసుకోలేదని అన్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన కీలకమైన పరికరాలు పనిచేయని స్థితిలో ఉంటే వెంటనే స్పందించి వాటిని వినియోగం లోకి తీసుకురావాలని ఆదేశించారు. అన్ని ఆరోగ్య కేంద్రాలలో వైద్య పరికరాలు నిర్వహణ బాధ్యతను సంబంధిత మెడికల్ అధికారికి లేదా ప్రత్యేక అధికారికి అప్పగించాలని స్పష్టం చేశారు.

**సోలార్ యూనిట్ల పరిశీలన...**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గండుగులపల్లిలో చేపడుతున్న మోడల్ సోలార్ పనులను కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారుల ఇళ్లల్లో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్యానెల్లను, సోలార్ యూనిట్ల ఏర్పాటు పనుల పురోగతిపై అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం 424 మంది గృహ జ్యోతి లబ్ధిదారులకు సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు కలెక్టర్ అంకిత్ కు వివరించారు. స్లాబు ఉన్న 250 ఇళ్లకు సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేస్తున్నామని, 242 ఇళ్లల్లో సోలార్ యూనిట్లు పనులు పూర్తి అయ్యాయని, రెండు కిలోమీటర్ల సామర్థం కలిగిన సోలార్ యూనిట్ ఇంటికి సుమారు రెండు లక్షల వ్యాయం తో ఏర్పాటు చేస్తున్నట్లు ఒక్కో యూనిట్ ద్వారా 8 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని లబ్ధిదారులు తమ గృహ అవసరాలకు వినియోగించుకున్న అనంతరం మిగిలిన విద్యుత్తును ప్రభుత్వం కొనుగోలు చేసి యూనిట్ కి రెండు రూపాయలు చొప్పున చెల్లిస్తుందని వివరించారు. గృహ జ్యోతి పథకంతో పాటు సోలార్ యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు కలెక్టర్ అంకిత్ సూచించారు. మిగిలిన ఇళ్లలో సోలార్ యూనిట్లు ఏర్పాటు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



**ప్రిన్సిపాల్, వార్డెన్లకు షోకాజ్ నోటీసులు...**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాల, పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు, కిచెన్, డైనింగ్ హాల్, తరగతి గదులు, డిజిటల్ క్లాస్ రూమ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. అపరిశుభ్రంగా ఉన్న పరిస్థితులను గమనించిన కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన పాఠశాలలో తరగతి గదులను అపరిశుభ్రంగా ఉండడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిసరాలను ,తరగతి గదులను శుభ్రం చేసి తీసుకొన్న చర్యలను, ఫోటోలను తనకు పంపించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. డైనింగ్ హాల్ తనిఖీ చేసి విద్యార్థులతో మెనూ ప్రకారం వారికి భోజనం అందుతుందా అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. కిచెన్, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించి మెనూలో పేర్కొన్న కూర అందుబాటులో లేకపోవడాన్ని గుర్తించిన కలెక్టర్ వార్డెన్ ను ప్రశ్నించారు. విద్యార్థులకు అందించే భోజనం విషయంలో ఎలాంటి నిరక్ష్యం, అలసత్వాన్ని సహించేదిలేదని స్పష్టం చేశారు. పరిసరాల పరిశుభ్రత, పాఠశాల నిర్వహణ, మెనూ అమలులో నిరక్ష్యం వహించినందుకు ప్రిన్సిపాల్, వార్డెన్లకు షో కాజ్ నోటీలు జారీచేయాలని అధికారులు ఆదేశించారు. విద్యుత్ సదుపాయాలను పరిశీలించి అవసరమైన పరికరాలకు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలన్నారు. నిరక్ష్యం వహిస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట డిప్యూటీ కలెక్టర్, దమ్మపేట తహసిల్దార్ మద్దినేని మురళి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## 6వ బెటాలియన్ వార్షిక క్రీడా పోటీలు



**లక్ష్మీదేవిపల్లి, ప్రభాతవార్త, ఆగస్టు 20**



6వ బెటాలియన్ చాతకొండ, భద్రాద్రి కొత్తగూడెం నందు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2026 రెండవ రోజు పోటీలు బెటాలియన్ కమాండెంట్ పి.సి.వి. రమణ ఆధ్వర్యంలో ఉత్కంఠభరితంగా జరిగాయి. రెండవ రోజు జరిగిన క్రీడా పోటీల విభాగాలలో బెటాలియన్ పోలీసు సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొని లాంగ్ జంప్, డిస్కస్ త్రో, 100 మీటర్ల పరుగు పందెం, టగ్ ఆఫ్ వార్ లలో తమ సత్తా చాటారు.ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్లు హెచ్. అబ్దుల్ రషీద్, బి. మరియదాసు, ఎ.వి. రమణయ్య, ఏ.ఓ సత్యవతి, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, బెటాలియన్ మినిస్టీరియల్ స్టాఫ్, బెటాలియన్ యూనిట్ హాస్పిటల్ స్టాఫ్, బెటాలియన్ పోలీసు సిబ్బంది, కుటుంబ సభ్యులు మరియు బెటాలియన్ లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# వరప్రదాయని.. "వరలక్ష్మీ" వ్రతం

### శ్రావణ శుక్రవారం ప్రతి ఇంటా వరలక్ష్మీవ్రతాల సందడి

**సంపద.. సౌభాగ్యం, ఆరోగ్యం, ఐశ్వర్యం, కుటుంబ శ్రేయస్సు కోసం ఆరాధన**

**శ్రావణమాసంలోనే వరలక్ష్మీ వ్రతం**

**పురాణ విశ్వాసాల నుంచి నేటి తరానికి చేరిన వర ప్రదాయం**

**ఇల్లందు, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

శ్రావణమాసం వచ్చిందంటే చాలు పల్లె నుంచి పట్నం వరకు ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుంది. ఆలయాల్లో ప్రత్యేక పూజలు ఇంటింటా నోములు వ్రతాలు పసుపు, కుంకుమల పరిమళం మామిడి తోరణాలు పూల అలంకరణలు దీపాల వెలుగులు భక్తిశ్రద్ధలతో మహిళల సందడి కనిపిస్తుంది. ఈ శ్రావణమాసంలో అత్యంత విశిష్టమైన వ్రతాల్లో వరలక్ష్మీ వ్రతం ఒకటి ప్రత్యేకంగా శ్రావణ శుక్రవారం రోజున మహిళలు లక్ష్మీదేవిని వరలక్ష్మీ రూపంలో పూజిస్తూ కుటుంబ సుఖసంతోషాలు, సౌభాగ్యం, ఆయురా రోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని కోరుకుంటారు. తరత రాలుగా వస్తున్న ఈ సంప్రదాయం కేవలం ఒక పూజా కార్యక్రమం మాత్రమే కాదు కుటుంబ బంధాలను, ఆధ్యాత్మిక విశ్వాసాలను, సాంప్రదాయ విలువలను కలిపే ఒక గొప్ప పండుగగా రూపుదిద్దుకుంది.

**అసలు వరలక్ష్మీ అంటే ఎవరు**

'వర' అంటే వరాలను ప్రసాదించేది. 'లక్ష్మీ' అంటే ఐశ్వర్యానికి ప్రతీక. అందుకే వరాలను ప్రసాదించే లక్ష్మీదేవి స్వరూపాన్ని వరలక్ష్మీగా భక్తులు ఆరాధిస్తారు హిందూ సంప్రదాయంలో లక్ష్మీదేవిని విష్ణుమూర్తి సహధర్మచారిణిగా, సంపదసమృద్ధికి అధిష్ఠాన దేవతగా భావిస్తారు అయితే లక్ష్మీ అంటే కేవలం ధనం మాత్రమే కాదు జీవితం సంతోషంగా సాగేందుకు అవసరమైన అనేక రకాశుభసంపదలకు లక్ష్మీదేవి ప్రతీకగా భావిస్తారు అందుకే వరలక్ష్మీ వ్రతంలో భక్తులు కేవలం డబ్బు కోసం మాత్రమే ప్రార్థించరు ఇంట్లో ఆరోగ్యం ఉండాలి పిల్లలు అభివృద్ధి చెందాలి కుటుంబంలో ఐక్యత ఉండాలి దాంపత్య జీవితం సంతోషంగా ఉండాలి చదువు, ఉద్యోగం, వ్యాపారాల్లో విజయం కలగాలి ఇంట్లో శాంతి నెలకొనాలి అని కోరుకుంటారు.

**శ్రావణమాసానికే అంతటి ప్రత్యేకత ఎందుకు**

హిందూ క్యాలెండర్‌లో శ్రావణమాసాన్ని అత్యంత పవిత్రమైన మాసాల్లో ఒకటిగా భావిస్తారు. వర్షాకాలంలో ప్రకృతి పచ్చదనంతో కళకళలాడే సమయం ఇదే పంటలు చిగురించే కాలం ప్రకృతి కొత్త జీవాన్ని సంతరించుకునే కాలం అందుకే శ్రావణమాసం సమృద్ధి, సంతృప్తి, శుభా నికి ప్రతీకగా భావించబడింది. ఈ మాసంలో సోమ వారా లు శివారాధనకుమంగళవారాలు మంగళగౌరీ పూజ కు శుక్రవారాలు లక్ష్మీదేవి ఆరాధనకు ప్రత్యేకంగా భావి ంచే సంప్రదాయాలు అనేక ప్రాంతాల్లో ఉన్నాయి అం దులో శుక్రవారం లక్ష్మీదేవికి ప్రీతికరమైన రోజుగా భావిం చడం తో శ్రావణ శుక్రవారాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది

**వరలక్ష్మీ వ్రతం వెనుక పురాణ కథ**

వరలక్ష్మీ వ్రతానికి సంబంధించి ప్రసిద్ధమైన పురాణ గాథ చారుమతి అనే స్త్రీతో ముడిపడి ఉంది పురాణ కథనం ప్రకారం మగధ దేశంలోని కుండిన నగరంలో చారుమతి అనే సత్ప్రవర్తన కలిగిన మహిళ ఉండేది ఆమె తన భర్తను, అత్తమామలను ఎంతో భక్తిశ్రద్ధలతో చూసుకుంటూ ఉండేది ఆమె భక్తికి సంతోషించిన లక్ష్మీదేవి ఒకరోజు కలలో ప్రత్యక్షమై శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం తనను వరలక్ష్మీ రూపంలో పూజించాలని సూచించినట్లు కథనంచారుమతి ఆ విషయాన్ని తన కుటుంబ సభ్యులకు, ఇతర మహిళలకు తెలియజేసింది అందరూ కలిసి శ్రద్ధాభక్తులతో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించినట్లు పురాణ గాథ చెబుతుంది ఆ వ్రతం అనంతరం వారికి లక్ష్మీదేవి అనుగ్రహం లభించిందని విశ్వాసం అప్పటి నుంచి ఈ వ్రతం అనేక ప్రాంతాల్లో మహిళల ఆచారంగా కొనసాగుతూ వచ్చిందని సంప్రదాయం చెబుతోంది.

**ఎందుకు ప్రధానంగా మహిళలే చేస్తారు**

వరలక్ష్మీ వ్రతం ప్రధానంగా సుమంగళి మహిళలు ఆచరించే సంప్రదాయంగా ప్రసిద్ధి చెందింది భర్త ఆయురారోగ్యాలు, కుటుంబ సౌభాగ్యం, పిల్లల శ్రేయస్సు కోసం మహిళలు ఈ వ్రతాన్ని చేస్తారు అయితే లక్ష్మీదేవిని పూజించడం మహిళలకే పరిమితం కాదనే భావన కూడా ఉంది. కుటుంబ శ్రేయస్సు కోసం ఎవరైనా భక్తితో లక్ష్మీదేవిని ఆరాధించవచ్చు ఈ వ్రతంలో మహిళలు ఒకరికొకరు వాయనం ఇచ్చుకోవడం, పసుపు, కుంకుమలు పంచుకోవడం వంటి ఆచారాల ద్వారా పరస్పర మైత్రిని పెంపొందించుకుంటారు లక్ష్మీదేవిని ఎనిమిది ప్రధాన రూపాల్లో కొలుస్తారు. ఆదిలక్ష్మీ !!ఆధ్యాత్మిక సంపదకు ప్రతీధనలక్ష్మీ - ఆర్థిక సంపదకు ప్రతీధాన్యలక్ష్మీ - ఆహారం, పంటలు, వ్యవసాయ సమృద్ధికి ప్రతీధైర్యలక్ష్మీ - ధైర్యం, ఆత్మవిశ్వాసానికి ప్రతీక.గజలక్ష్మీ - రాజసం, వైభవానికి ప్రతీక. సంతానలక్ష్మీ - సంతానం, కుటుంబ వృద్ధికి ప్రతీక.విజయలక్ష్మీ - విజయానికి ప్రతీవిద్యాలక్ష్మీ - విద్య, జ్ఞానానికి ప్రతీఅంటే సంపద అంటే కేవలం చేతిలో ఉన్న డబ్బు కాదనే గొప్ప తత్వాన్ని అష్టలక్ష్మీ భావన తెలియజేస్తుంది.

**కలశానికి ఎందుకు అంతటి ప్రాధాన్యం**

కలశంలో పవిత్ర జలాన్ని ఉంచి, దానిపై కొబ్బరికాయను ఏర్పాటు చేసి, పసుపు, కుంకుమ, పూలతో అలంకరిస్తారు. కొందరు ప్రాంతాల్లో కలశానికి లక్ష్మీదేవి ముఖాన్ని అమర్చి ప్రత్యేకంగా అలంకరిస్తారు. కలశాన్ని శుభానికి, సంపూర్ణతకు ప్రతీకగా భావిస్తారు. పూజలో కలశాన్ని దేవతా స్వరూపంగా ఆరాధిస్తారు పసుపును శుభానికి, పవిత్రతకు ప్రతీకగా భావిస్తారు. కుంకుమను సౌభాగ్యానికి ప్రతీకగా భావించే సంప్రదాయం ఉంది అందుకే పూజ అనంతరం మహిళలు ఒకరికొకరు పసుపు, కుంకుమలు ఇచ్చుకోవడం ద్వారా నీ ఇంట్లో కూడా సుఖసంతోషాలు నిండాలి అనే శుభాకా ంక్షను వ్యక్తం చేస్తారు వరలక్ష్మీ వ్రతంలో మహిళలు పవిత్రమైన తోరాన్ని చేతికి కట్టుకోవడం కూడా ముఖ్యమైన ఆచారం తోరంలోని ముడులు వ్రత సంకల్పానికి, దేవతా స్మరణకు ప్రతీకగా భావిస్తారు వ్రతాన్ని శ్రద్ధగా ఆచరించి, కుటుంబ శ్రేయస్సు కోసం సంకల్పం చేసుకోవడమే దీని ప్రధాన ఉద్దేశంగా సంప్రదాయంలో చెప్పబడుతుంది.

**వ్రతం చేస్తే సిరి సంపదలు పెరుగుతాయని నమ్మకం**

వరలక్ష్మీ వ్రతం చేస్తే తప్పనిసరిగా ధనం పెరుగుతుందని లేదా ఒక నిర్దిష్ట భౌతిక ఫలితం వస్తుందని శాస్త్రీయంగా నిరూపిత ఆధారం లేదుఅయితే భక్తి పరంగా చూస్తే వ్రతం ద్వారా మనిషిలో నియమం, క్రమశిక్షణ, దైవభక్తి, దానం, కుటుంబం పట్ల బాధ్యత వంటి విలువలు పెంపొందుతాయని భక్తుల విశ్వాసం అందుకే ఈ వ్రతాన్ని డబ్బు సంపాదించే పూజగా కాకుండా కుటుంబ శ్రేయస్సు కోసం చేసే ఆధ్యాత్మిక సంకల్పంగా చూడటం సముచితం

**ఒక్క ఇంటి పూజ కాదు.. కుటుంబాన్ని కలిపే వేడుక**

వరలక్ష్మీ వ్రతం మరో గొప్ప ప్రత్యేకత కుటుంబ సభ్యులందరినీ ఒకచోట చేర్చడం పూజ కోసం ఇంటిని శుభ్రం చేయడం నుంచి పూజా సామగ్రి సిద్ధం చేసుకోవడం వరకు కుటుంబ సభ్యులంతా భాగస్వాములవుతారు. పిల్లలకు పూజా సంప్రదాయాలు పరిచయం అవుతాయి. పెద్దల నుంచి చిన్నతరానికి ఆచారాలు సంక్రమిస్తాయి అందుకే ఇది కేవలం ఒక రోజు పూజ కాదు ఒక తరం నుంచి మరో తరానికి సాంస్కృతిక వారసత్వాన్ని అందించే ప్రక్రియ వరలక్ష్మీ వ్రతంలో వాయనం ఇవ్వడం వెనుక కూడా సామాజిక సందేశం ఉంది పూజ అనంతరం ఇతర మహిళలకు పసుపు, కుంకుమ, పండ్లు, ప్రసాదం తదితరాలను అందిస్తూ శుభాకాంక్షలు తెలుపుతారు.దీని ద్వారా నేను మాత్రమే సుఖంగా ఉండాలిఅనే భావన కాకుండా అందరూ సంతోషంగా ఉండాలి అనే సామూహిక సంకల్పం వ్యక్తమవుతుంది.

# ప్రిన్సిపాల్ హత్యకు నిరసనగా కూసుమంచిలో ర్యాలీ

## నేడు ప్రైవేటు విద్యాసంస్థల బంద్

కూసుమంచి, ఆగస్టు 20(ప్రభాతవార్త ) :



నల్గొండలో ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యకు నిరసనగా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపులో భాగంగా కూసుమంచి మండల కేంద్రంలో ప్రైవేటు విద్యాసంస్థల ఆధ్వర్యంలో గురువారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రైవేటు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థల నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మృతురాలు రూపారెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. కూసుమంచి మండల కేంద్రంలోని ప్రధాన వీధుల మీదుగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తూ హత్యను తీవ్రంగా ఖండించారు. విద్యా రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలిపై జరిగిన దారుణ ఘటన సభ్య సమాజాన్ని కలచివేసిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్యా రంగంపై దాడిని ఖండించాలి కూసుమంచి గ్లోబల్ రెయిన్బో విద్యాసంస్థల అధినేత మహమ్మద్ ఇర్షాద్ అహ్మద్, నాయకన్ గూడెం, చందన విద్యాసంస్థల కరస్పాండెంట్ నాగార్జున, కూసుమంచి విజన్ స్కూల్ కరస్పాండెంట్ అజారుద్దీన్ మాట్లాడుతూ..ఒక ఉపాధ్యాయుడు తన సొంత బిడ్డల భవిష్యత్తు కోసం మాత్రమే కాకుండా తరగతి గదిలోని 40 మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రమిస్తాడని అన్నారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు ఎంతో బాధ్యతతో పనిచేస్తారని, అలాంటి ఉపాధ్యాయుల భద్రతకు సమాజం, ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. ఆగస్టు 21న విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా ఆగస్టు 21న ప్రైవేటు విద్యాసంస్థల బంద్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హత్యకు నిరసనగా విద్యాసంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు సంఘీభావం ప్రకటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాలయం ప్రిన్సిపాల్ కొక్కిరేణి సీతారాములు. విద్యా వికాస్ కరస్పాండెంట్ సోనీ శేఖర్ కూసుమంచి జేవిఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి గ్లోబల్ రెయిన్బో స్కూల్ ఇన్చార్జిస్ జాహ్నవి పాపారావు గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్. పాలేరు వివేకానంద విద్యనికేతన్ కరస్పాండెంట్ జగన్. వివిధ స్కూల్ ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## రోడ్లో వరి నారు వేసి రోడ్లపై బైఠాయించిన స్థానికులు



వైరా టౌన్ ఆగస్టు 20 (ప్రభాత వార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలో 12 13 వార్డులో స్థానికులు వినూత్న నిరసన తెలిపారు. సుమారు 6 కోట్ల వ్యయంతో సీసీ రోడ్డు శంకుస్థాపన చేసినా కానీ ఇప్పటివరకు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహానికి గురై రోడ్డుపై వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. నిత్యం బురద గుంటలుగా మారిన రోడ్డుపై ప్రయాణాలు చేయలేకపోతున్నామని ఈ సందర్భంగా వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు ఇప్పటికైనా స్పందించాలని కోరుతూ రోడ్డుపై వరినాట్లు వేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామానికి రోడ్డు వేయించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## రామ తులసమ్మకు నివాళులు



తల్లాడ ఆగస్టు 20: ప్రభాతవార్త

దివంగత నారాయణపురం మాజీ ఎంపీటీసీ వేమిరెడ్డి రామ తులసమ్మ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు తల్లాడకు చెందిన మాజీ సర్పంచ్ వేమిరెడ్డి కృష్ణారెడ్డి సతీమణి రామ తులసమ్మ సంవత్సరీకాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు గొడుగునూరి లక్ష్మీరెడ్డి దుండేటి వీరారెడ్డి పొట్టేటి జనార్దన్ రెడ్డి నున్న శీను నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు

## ఎంఈఓ ను సన్మానించిన ఎంఆర్ సి సిబ్బంది

తల్లాడ ఆగస్టు 20 :ప్రభాతవార్త

జపాన్ లో విద్యా వ్యవస్థ పై అధ్యయనం చేయడం కోసం తెలంగాణ నుండి ఉపాధ్యాయ బృందం వెళ్తుండగా అందులో సీనియర్ ఎంఈఓ గా ఉన్న దామోదర్ ప్రసాద్ ఎంపిక కాగా గురువారం ఎంఆర్సిసి సిబ్బంది సన్మానించారు వారం రోజులపాటు జపాన్ లో పర్యటిస్తున్న నేపథ్యంలో కార్యక్రమం విజయవంతంగా కొనసాగాలని సిబ్బంది తమ వంతు కర్తవ్యం గా దామోదర ప్రసాద్ ని సన్మానించి అభిమానం చాటుకున్నారు ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి శివ ఖమ్మంపాటి శ్రీనివాసరావు నవీన్ తోపాటు సీఆర్పీలు పాల్గొన్నారు

## చదువు ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపు

కామేపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:

చదువుకోవడం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం మరింతగా పెంపొందుతుందని జిల్లా వయోజన విద్యాధికారి రాజేంద్రప్రసాద్, సెర్ప్ ఏపీఎం వెంకట రామారావు అన్నారు. లో గురువారం నిర్వహించిన ఉల్లాస్ కార్యక్రమంలో ప్రసంగించారు. మహిళ లు చదువుకోవడం అంటే కేవలం అక్షరాలు నేర్చుకోవ డం మాత్రమే కాదని చదువు ద్వారా ఆత్మవిశ్వా సం, నిర్ణయాత్మక సామర్థ్యం, హక్కులపై అవగాహన, సమాజంలో గౌరవం పెరుగుతాయని అన్నారు. ఒక మహిళ అక్షరాస్యురాలైతే ఆమె కుటుంబంల ోని పిల్లల విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, ఆర్థిక నిర్వహణ వంటి అనేక అంశాలపై సానుకూల ప్రభావం చూపగలదని తెలిపారు. ఉల్లాస్ కార్యక్ర మం ద్వారా నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించి వారికి చదవడం, రాయడం, సంఖ్యా పరిజ్ఞానంతో పాటు ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యత అందించాలని సూచించా రు పతి మహిళ ఓపెన్ టెన్త్, ఇంటర్ ద్వారా అడ్మిషన్ స్కూల్ టాస్ ద్వారా తెలియజేయడం జరిగింది. మహిళా సంఘాల ప్రతినిధులు, వాలంటీర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించా రు. "చదువుకున్న మహిళ – ఆర్థికంగా అవగాహన కలిగిన మహిళ –సాధికార మైన కుటుంబం" అనే లక్ష్యంతో ఉల్లాస్ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## తల్లాడ మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా విజయ్



తల్లాడ ఆగస్ట్ 20: ప్రభాతవార్త

తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా అన్నారు గూడెం చెందిన కొత్తపల్లి విజయ్ ను స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమై దయానంద్ నియమించారు రాజీవ్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూరి లక్ష్మీరెడ్డి అధ్యక్షతన విజయం సన్మానించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గోవింద్ శ్రీనివాసరావు తుమ్మలపల్లి రమేష్ వేమిరెడ్డి కృష్ణారెడ్డి ఏరి నరసింహారావు మాట్లాడుతూ తల్లాడ మండలంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మర్సకట్ల బాబురావు తాళ్ల జోసెఫ్ కోడూరు రాము మూకర ప్రసాద్ కంచిసాని వెంకటేశ్వర్లు హరీష్ రెడ్డి తాళ్ల వెంకటి కోసూరి వెంకటేశ్వరరావు పాల్గొని విజయ్ ను సన్మానించారు

## మహాసభలు విజయవంతం చేయండి

తల్లాడ ఆగస్టు 20 :ప్రభాతవా

ఈనెల 23, 24 తేదీలలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా 17వ మహాసభలను సత్తుపల్లి పట్టణంలోని జరగనున్నాయని మహాసభల జయప్రదం కొరకు తల్లాడ మండలంలోని వివిధ గ్రామాల్లో కార్మికులకు తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు తాళ్లూరి లక్ష్మి నిమ్మటూరి రామకృష్ణ ఆధ్వర్యంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లామహాసభలను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా సభ్యులు మంకెన కృష్ణ, మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ తల్లాడ మండల అధ్యక్షురాలు ఇనపనూరి సాయమ్మ, మరియమ్మ, వెంకటమ్మ, ఏసు, గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి పొలంలో పంట కుంట ప్రతి ఊరి లో నీటి కుంట



కామేపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:

ప్రతి పొలంలో పంట కుంట, ప్రతి ఊరిలో నీటి కుంట, ప్రతి ఇంటా ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టాలని డి ఆర్ డి ఏ పి డి కొండపల్లి శ్రీరామ్ కోరారు. కామేపల్లి మండ ల పరిధిలోని కామేపల్లి, ఊట్కూర్, పొన్నెకల్, రుక్కి తండా తదితర గ్రామాల్లో పంట కుంట పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతుల పంట పొలాల్లో భూగర్భ జలాలను పెంచేందుకు పంట కుంటలను విబిజీ రామ్ జీ ద్వారా నిర్మిస్తున్నట్టు తెలిపారు. రైతులు పంట కుంటలను నిర్మించి భూగర్భ జలాల పెంపుదలకు తోడ్పడాలని కోరారు. నిర్దేశించిన లక్ష్యసాధనకు స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధరావత్ సోంలాల్, ఎం పి ఓ వివిఎస్ శాస్త్రి, ఏపీడి, ఏపీవో అద్దంకి శ్రీరాణి, సర్పంచ్ లు రమాదేవి, హనుమంతరావు, అజ్మీర బుల్లి, భూమిక, బానోత్ కమలా దేవయ్య, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, వసంత, ఎండి ఫజల్, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్ లు సుప్రియ, బావ్ సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్, సీనియర్ మెట్లు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లం పట్టివేత

టేకులపల్లి, ప్రభాతవార్త:

నాటు సారాయి తయారీకి ఉపయోగించే నల్లబెల్లం పట్టిక 648 కేజీలు పట్టుకున్నట్లు టేకులపల్లి ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు కొత్తగూడెం కి చెందిన శారదా రామ్ కుమార్ అనే వ్యక్తి సారా కి ఉపయోగించే నల్ల బెల్లాన్ని టేకులపల్లి కి చెందిన నరేంద్రుల అనిల్ బాబు కు సుజుకి వ్యాన్ ద్వారా గుగులోతు కుమార్ ద్వారా అక్రమంగా తరలిస్తుండగా టేకులపల్లి ఎస్సై కే తిరుపతి పట్టుకొని 648 కేజీల బెల్లాన్ని 10 కేజీల పట్టిక మారుతి సుజుకి వ్యాన్ ని సీజ్ చేసినట్టు తెలిపారు




## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, ఆగస్టు 20(ప్రభాతవార్త):



ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), భద్రాచలంలో 2026-27 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. జాన్ మిల్టన్ తెలిపారు. కామర్స్ (బీఎఫ్ఎస్ఐ) - 1కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ - 1పీజీలో కనీసం 55 శాతం మార్కులు సాధించిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు పీజీలో 50 శాతం మార్కులు ఉంటే అర్హత కల్పిస్తారు. పీ. హెచ్‌డీ, నీట్, ఎస్ఎల్ఈటీ, ఎస్ఈటీ తో పాటు బోధన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆగస్టు 22 సాయంత్రం 4 గంటల్లోపు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భద్రాచలం కార్యాలయంలో అందజేయాలి. దరఖాస్తుతో పాటు పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ మార్కుల జాబితాలు, పీ. హెచ్‌డీ, నీట్, ఎస్ఎల్ఈటీ, ఎస్ఈటీ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం, బోధన అనుభవ ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ కాపీలను జత చేయాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆగస్టు 24 ఉదయం 10 గంటలకు కొత్తగూడెంలోని శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో తప్పనిసరిగా హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు.

## సోడి ముత్యాలక్క భౌతిక కాయానికి ఎమ్మెల్యే నివాళులు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :(ఆగస్టు 20)



దుమ్ముగూడెం మండల పరిధిలోని నందుల చిలక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోడి రామచిట్టి సతీమణి ముత్యాలక్క అనారోగ్యంతో మృతి చెందింది మృతదేహాన్ని భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు గురువారం నందుల చిలక గ్రామం సందర్శించి భౌతిక కాయానికి నివాళులర్పించారు ఈ సందర్భంగా కుటుంబానికి సానుభూతిని సంతాపాన్ని తెలిపారుఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి అన్నే సత్యాలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుంజా శ్రీనివాసరావు పూజారి సూర్యచంద్రరావు మోతుకూరి శ్రీకాంత్ బొల్లి శేఖర్ బుర్రం మణి జెట్టి రామకృష్ణ కనుకు ముత్తయ్య సర్పంచ్ లు పొడియం సుబ్బారావు తునికి జయరాం సరియం ధనలక్ష్మి మాజీ ఎంపీటీసీ సోడే తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడు అరెస్ట్

దుమ్ముగూడెం ప్రభాతవార్త (ఆగస్టు 20):

దుమ్ముగూడెం గ్రామానికి చెందిన సెర్ప్ ఉద్యోగి గౌరారపు నరసింహారావు పై కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ఉప్పాడ హర్షిత్ రెడ్డి అనే యువకుడ్ని దుమ్ముగూడెం పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు మంగళవారం రాత్రి తన ఇంటి వద్ద ఉన్న నరసింహారావు ను కత్తితో దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన దుమ్ముగూడెం మండలంలో సంచలనం రేపింది నిందితుడు హర్షిత్ రెడ్డి ని పోలీసులు అదుపులోకి విచారించి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# గిరిజన చట్టాలతో కూడిన విద్యా సిలబస్ రూపొందించాలి

### ఐటీడీఏ పీఓకు గోండ్వానా సంక్షేమ పరిషత్ వినతి

భద్రాచలం, ప్రభాతవార్త:



ఏజెన్సీ ప్రాంతంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు గిరిజనుల హక్కులు, చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా ప్రత్యేక సిలబస్‌ను రూపొందించాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ ఉభయ రాష్ట్రాల కన్వీనర్ సొందే వీరయ్య కోరారు. ఈ నెల 17న చర్ల మండల కేంద్రంలో ప్రారంభమైన పాదయాత్ర దుమ్ముగూడెం మీదుగా గురువారం భద్రాచలం ఐటీడీఏకు చేరుకుంది. ఈ సందర్భంగా ఐటీడీఏ పీఓకు వినతిపత్రం అందజేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏజెన్సీ చట్టాలు, ఐదో షెడ్యూల్ ప్రాంతాల హక్కులపై అవగాహన కల్పించాలని వీరయ్య కోరారు. గిరిజన విద్య ద్వారానే భవిష్యత్తులో గిరిజనుల మనుగడ, భూమి హక్కులను పరిరక్షించగలమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజనుల భూమి హక్కులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం మలిదశలో 100 రోజుల దండయాత్ర కార్యక్రమాన్ని చేపడతామని ప్రకటించారు. పాదయాత్రకు సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా మహిళా సంఘం కార్యదర్శి కల్పనక్క, పీడీఎస్ జిల్లా కార్యదర్శి మునిగల శివప్రశాంత్, జీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి, ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ సంఘీభావం తెలిపారు. ఆదివాసీ నాయకులు కుంజా శ్రీనివాస రావు, కొర్స నరసింహమూర్తి, ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముర్రం వీరభద్రం, వాసం నాగరాజు, ఆదివాసీ పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ ఇర్ప రాజు, అపర్ణ, జీవీపీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బిరబోయిన శేఖర్, బిరబోయిన అరుణ, సున్నం సుబ్బయ్య, పాయం సన్యాసి, కారం సాయమ్మ, కారం నాగసుధ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతుల.. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి...**

**బేతుపల్లి రెవెన్యూ గ్రామంలో ఇప్పటికే 6 వేల ఎకరాల భూ రీ సర్వే పూర్తి**

**రీ సర్వే అనంతరం 30 రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ**

**ఆ తర్వాత ఆధార్ తరహాలో భూధార్ కార్డులు**

**అక్రమంగా 22ఏ భూముల క్రమబద్ధీ కరణకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు**

**రాష్ట్రంలో భూ సమస్యలు లేని పరిస్థితి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం**

**నారాయణపురంలో రైతులతో ముఖా ముఖి, ప్రత్యేక అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రి**

సత్తుపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త



రాష్ట్రంలోని రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే భూభారతి చట్టం లక్ష్యమని, రైతుల భూ హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధి, నిజాయితీతో పనిచేస్తోందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం సత్తుపల్లి మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో కడ్డాల్వల్, నాన్‌కడ్డాల్వల్ గ్రామాల భూ రీ సర్వేపై నిర్వహించిన రైతుల ముఖాముఖి, ప్రత్యేక అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని బేతుపల్లి, రామానగరం, తాళ్లమడ, గంగారం, నారాయణపురం, రామ గోవిందపురం, పాకాలగూడెం గ్రామాల పంచాయతీ ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భూ రీ సర్వే ప్రక్రియ, భూ హక్కుల నమోదుపై తమకు ఉన్న సందేహాలు, సమస్యలను రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూబేతుపల్లి రెవెన్యూ గ్రామం లో గత 25 రోజులుగా సుమారు 6 వేల ఎకరాల భూ రీ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. బేతుపల్లి రెవెన్యూ గ్రామంలో మొత్తం 12,047 ఎకరాల భూమి ఉందని, మొత్తం భూమికి రీ సర్వే నిర్వహిస్తున్నా మని మిగిలిన మరో 6 వేల ఎకరాల భూమికి కూడా రీ సర్వే పూర్తి చేస్తామని తెలిపారు. రీ సర్వే సందర్భంగా రైతులకు ఏవైనా అభ్యం తరాలు, సందేహాలు లేదా లోపాలు కనిపిస్తే వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. రీ సర్వేలో ఏదైనా తప్పు జరిగితే రైతులు ఆ విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తే సరిదిద్దేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రీ సర్వే ప్రక్రియను పారదర్శ కంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూస్తామని స్పష్టం చేశారు. వ్యవసాయ భూములకు వెళ్లే దారులు తప్పనిసరిగా ఉండేలా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పొలాలకు వెళ్లే దారులకు పట్టాలు ఇవ్వొద్దని, దారులను రైతుల భూముల్లో భాగంగా నమోదు చేయొద్దని స్పష్టం చేశారు. రైతులు తమ పొలాలకు సులభంగా చేరుకునేలా అవసరమైన అప్రోచ్ రోడ్లు, దారులను పరిరక్షించాలని సూచించారు. చెరువులను తప్పనిసరిగా పరిరక్షించాలని మంత్రి అన్నారు. చెరువులకు అవసరమైన హద్దులు, రక్షణ చర్యలు, కాంపౌండ్ నిర్మాణం వంటి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సరిహద్దులను కూడా స్పష్టంగా నిర్ధారించాలని సూచించారు. చెరువులను పరిరక్షిస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. బేతుపల్లి రెవెన్యూ గ్రామంలో మొత్తం 12,047 ఎకరాల భూమి ఉండగా, సుమారు 2,026 ఎకరాలు అసైన్డ్ భూములుగా ఉన్నాయని ఇందులో సుమారు 980 ఎకరాలను పేదలకు అందించినట్లు చెప్పారు. ఇంకా సుమారు వెయ్యి ఎకరాల అసైన్డ్ భూముల్లో కొంతమంది రైతులుసాగు చేస్తున్నప్పటికీ వారికి పట్టాలు లేవని వివరించారు. అసైన్డ్ భూములకు సంబంధించిన పట్టాలు ఎక్కడా కోల్పోవని మంత్రి స్పష్టం చేశారు. అర్హులైన రైతుల హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతులకు భూమిపైహక్కులు కల్పించే ప్రక్రియలో నిబంధనలకు అనుగుణంగా అన్ని అంశాలను పరిశీలిస్తామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో నిజంగా భూమిపై ఉన్న రైతులకు హక్కులు దక్కలేదని మంత్రి అన్నారు. భూములు లేని కొంతమందికి కూడా రైతుబంధు ప్రయోజ నాలు అందిన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. నాగార్జునసాగర్ పైలట్ ప్రాజెక్టు పరిధిలో నిర్వహించిన సర్వేలో సుమారు 3,400 వరకు నకిలీగా గుర్తించిన పట్టాదారు పాస్ బుక్‌లు బయటపడ్డాయని చెప్పారు. భూమి రైతులకు అత్యంత భావోద్వేగంతో కూడుకున్న అంశమని, ఇది రాజకీయ అంశం కాదని మంత్రి స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. నిజమైన రైతులకు భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వలక్ష్యమనిచెప్పారు. బేతుపల్లి గ్రామం తనకు కొత్త కాదని గ్రామంలోని భూ సమస్యలనుపరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మంత్రి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, ప్రజాప్రతినిధులు కూడా గ్రామంలోని సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ మంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ యంత్రాంగం మొత్తం క్షేత్రస్థాయిలో పనిచేసి రైతుల భూ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రతి భూ సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలుతీసుకుం టున్నామని చెప్పారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ ధరణి కారణంగా అనేక మంది రైతులు భూ సమస్యలను ఎదుర్కొన్నారని అన్నారు. ధరణి సమయంలో భూములు లేని కొంత మంది కూడా నకిలీ పట్టాదారు పాస్ బుక్‌లు పొందినట్లు గుర్తించామని, అర్హత లేని పాస్‌బుక్‌లను రద్దు చేసి వాటి ఆధారంగా పొందిన రైతుబంధు మొత్తాల ను రికవరీ చేయాలని దయానంద్ కోరారు. రైతులు తుంబూరు కృష్ణారెడ్డి గాదిరెడ్డి రాంబాబు రెడ్డి లు మాట్లాడుతూ భూ రీ సర్వే పారదర్శకంగా జరుగు తోందని తెలిపారు. పొరుగు రైతుల సమ్మతితోనే భూముల హద్దులను నిర్ణయి స్తున్నారని చెప్పారు. పాకలగూడెం పంచాయతీలోని వెనుకకుంట చెరువు 33 ఎకరాల చెరువును కొంతమంది ఆంధ్రాలో వారుఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఉప సర్పంచ్ చిన్న శెట్టిశెట్టి మాధవరావు, మలిశెట్టి శ్రీనివాసరావు, రైతులు మంత్రిదృష్టికితీసుకువచ్చారు. స్పందించిన మంత్రి చెరువును పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, చెరువును రక్షిస్తే భూగర్భ జలాలు పెరుగుతాయన పక్కన ఉన్న కలెక్టర్ ను ఆదేశించారు. కిష్టాపురం గ్రామంలోని సర్వే నంబర్ 263లో 721 ఎకరాల అసైన్డ్ భూమి ఉండగా, 811 ఎకరాలు పంపిణీ చేసినట్లు నమోదైందని రైతులు తెలిపారు. 90 ఎకరాల అదనపు కేటాయింపుపై విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమానికి గ్రామ ఉపసర్పంచ్ తుంబూరు తిరుమలరెడ్డి అధ్యక్షత వహించ గా, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డీఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్‌రావు, విద్యుత్ శాఖ ఎస్ ఇ శ్రీనివాసచారి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియదర్శిని లో ప్రారంభమైన సిఆర్‌టి ఓరియంటేషన్ కార్యక్రమం

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 20, ప్రభాత వార్త:**

ఖమ్మంలోని ప్రియదర్శిని ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజ్ అటానమస్లో బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న సి ఆర్ టి ఓరియంటేషన్ కంపెనీస్పెసిఫిక్ శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. టిసిఎస్, ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలను సాధించేందుకు విద్యార్థులను అవసరమైన నైపుణ్యాలతో తీర్చిదిద్దే లక్ష  ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కళాశాల చైర్మన్ కేటపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్ కెరీర్‌కు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన శిక్షణ ఎంతో కీలకమని తెలిపారు. ప్రముఖ ఐటి కంపెనీల నియామక విధానాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా వారి ఉద్యోగ అవకాశాలను మరింత మెరుగుపరచవచ్చని అన్నారు. విద్యార్థులు శిక్షణను సద్వినియోగం చేసుకుని



తమ ప్రతిభను నిరూపించుకోవాలని ఆకాంక్షి  ంచారు. ప్రిన్సిపాల్ డా. బి. గోపాల్ మాట్లాడుతూ, క్యాంపస్ నియామకాలలో విద్యార్థులు మెరుగైన అవకాశాలను సాధించేందుకు సీఆర్‌టీ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సాధారణ విద్యతో పాటు సామర్థ్య పరీక్షలు, తార్కిక ఆలోచనా నైపుణ్యాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం, ఇంటర్వ్యూ నైపుణ్యాలపై నిరంతరం సాధన చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మైయాక్స్ స్కిల్స్ ల్యాబ్ సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి, వ్యవస్థాపకులు ఏం మహేష్ కుమార్ ముఖ్య వక్తగా హాజరై విద్యార్థులకు సంస్థల వారీగా అందించే ప్రత్యేక శిక్షణ యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకట రమణ,మైయాక్స్ స్కిల్స్ ల్యాబ్ సంస్థ ప్రతినిధులు ఆర్ శ్రీధర్, సిహెచ్ ప్రవీణ్ కుమార్, వి సురేష్ , కళాశాల విభాగాధిపతులు, బోధనా సిబ్బంది, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ తివారి మన్మోహన్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.






## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజావాణి

**ఖమ్మం ఆగస్టు 20, ప్రభాత వార్త:**

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఖిప్రజావాణిఖి కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి దరఖాస్తు దారులు దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను అత్యంత సావధానంగా అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి ఎంతో ఆశతో కార్యాలయానికి వచ్చిన ప్రజల కష్టాలను ఓపికగా వినడమే కాకుండా, వారి నుండి స్వయంగా వినతిపత్రాలను స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని, సామాన్యుల సంక్షేమమే లక్ష  ్యంగా పనిచేస్తుందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన వారికి భరోసా కల్పించారు. తమ వద్దకు వచ్చిన ఏ ఒక్కరు కూడా నిరాశతో వెనుతిరగకుండా, అందరి సమస్యలను వీలైనంత త్వరగా, సానుకూలంగా పరిష్కరించేందుకు తన వంతుగా శాయశక్తులా కృషి చేస్తానని నూతి సత్యనారాయణ గౌడ్ ప్రజలకు హామీ ఇచ్చారు. శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, టి పి సి సి మద్ది శ్రీనివాసరెడ్డి, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు తూములూరి లక్ష్మీ  ్మనరసింహారావు,కిలారు అనిల్ కుమార్,దామా స్వరూప, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, విప్లవ కుమార్,నాయకులు మద్దినేని రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# వేపకుంట్ల గ్రామంలో " వన మహోత్సవం"

**రఘునాధపాలెం,ప్రభాతవార్త ఆగస్టు 20:**

మండలం కేంద్రంలోని వేపకుంట్ల గ్రామంలో ఈరోజు వన మహోత్సవం కార్యక్రమం జరిగింది. నర్సరీ లో ఉన్న మొక్కలు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ శ్రీమతి పొట్లపల్లి రమాదేవి రాజా మొక్కలను ఇంటింటికి పంపిణీ చేస్తూ ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో మొక్క నాటండి అంటూ పర్యావరణం కాపాడదాం అని చెబుతూసర్పంచ్ మొక్కల్ని నాటారు "మొక్కని నాటుదాంప్రకృతిని కాపాడుదాం" పర్యావరణం పరిరక్షణ భాగంగా



మొక్కలు నాటే వాటిని సంరక్షి  ంచాలని పచ్చని చెట్లు "వేపకుంట్ల గ్రామం ప్రగతికి మూలం"అని ఈ సందర్భంగా సర్పంచ్ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన యువకులు పాల్గొని మొక్కలు నాటి మిగతావి గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అశ్విని , ఫీల్డ్ అసిస్టెంట్ వెంకయ్య , గ్రామ పెద్దలు యువకులు సునీల్, ఏసురాజు, ఏబేలు,పాల్గొని గ్రామపంచాయతీ సిబ్బంది కుక్కల సందీప్, శ్రీను పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**ఖమ్మం టౌన్,ఆగష్టు 20,ప్రభాత వార్త :**

భారత మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని గురువారం మయూరి సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఖమ్మం పట్టణ డీసీసీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరిరాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశాభివృద్ధికి, యువతకు, సాంకేతిక రంగానికి అందించిన విశేష సేవలను స్మరించుకున్నారు. దేశాన్ని ఆధునికత వైపు నడిపించిన దార్శనిక నాయకుడిగా రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ గారి ఆశయాల సాధనకు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ లైబ్రరీ చైర్మన్ ఖాదర్ బాబా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పట్టణ డీసీసీ ఉపాధ్యక్షులు కోసూరు ప్రసాద్, పాలకుర్తి నాగేశ్వరరావు, ఐఎన్‌టీయూసీ నగర అధ్యక్షులు నరాల నరేష్ నాయుడు, ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష ్మణ్, అర్బన్ డీసీసీ ప్రధాన కార్యదర్శులు షేక్ ముజీబ్, గోడువర్తి శ్రీనివాసరావు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ల ప్రతిభా రెడ్డి, దండా సుజాత, శ్రీదేవి, బొమ్మ ఉదయ్, సాదే శంకర్, తుపాకుల మధు, డివిజన్ అధ్యక్షులు ఏడునూతల ప్రభాకర్ రావు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఊపిరితిత్తుల శస్త్రచికిత్సలకు భయపడాల్సిన అవసరం లేదు

## యశోద ఆసుపత్రి డాక్టర్ రోహన్ రెడ్డి

**ఖమ్మం వైద్య విభాగం,ఆగస్టు 20(ప్రభాత వార్త )**

ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులకు ప్రస్తుతం అత్యాధునిక శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని,ఊపిరితిత్తుల శస్త్రచికిత్సలు ప్రమాదకరమనే అపోహను ప్రజలు వీడాలని యశోద ఆసుపత్రి సోమాజిగూడ శాఖకు చెందిన థొరాసిక్ సర్జన్ డాక్టర్ రోహన్ రెడ్డి అన్నారు . గురువారం ఖమ్మం జిల్లా కేంద్రంలో యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. థొరాసిక్ సర్జరీ అంటే కేవలం గుండెకు సంబంధించిన శస్త్రచికిత్స కాదని,గుండెకు సంబంధించిన శస్త్రచికిత్సలను కార్డియో థొరాసిక్ సర్జరీగా పిలుస్తారని తెలిపారు. ఊపిరితిత్తులు,ఛాతీ భాగానికి సంబంధించిన శస్త్రచికిత్సలకు ప్రత్యేకంగా థొరాసిక్ సర్జరీ అనే విభాగం ఉందన్నారు. ముఖ్యంగా కొవిడ్ తర్వాత ఊపిరితిత్తుల వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెరిగిందని చెప్పారు.ఊపిరితిత్తులకు సంబంధించిన అనేక సమస్యలకు ప్రస్తుతం ప్రత్యేక శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.యశోద ఆసుపత్రి సోమాజిగూడలో పల్మనాలజీ,థొరాసిక్ సర్జరీ సేవలను 24 గంటలూ అందిస్తున్నామని చెప్పారు.అదేవిధంగా ఊపిరితిత్తుల మార్పిడి (లంగ్ ట్రాన్స్‌ప్లాంట్) సేవలను కూడా ప్రారంభించామని,ఇప్పటికే విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించి పలువురు రోగులు కోలుకుని ఆరోగ్యంగా ఉన్నారని వివరించారు.ఎండ్ స్టేజ్ లంగ్ డిసీజ్‌తో




బాధపడుతున్న వారికి ఊపిరితిత్తుల మార్పిడి కొత్త జీవితాన్ని అందించే అవకాశముందని డాక్టర్ రోహన్ రెడ్డి తెలిపారు. ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజెస్, ధూమపానం కారణంగా వచ్చే సీఓపీడీ వంటి వ్యాధుల్లో ఒక దశ తర్వాత ఊపిరితిత్తుల పనితీరు పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉంటుందని చెప్పారు. అలాంటి రోగులు శ్వాస తీసుకోవడానికి కూడా తీవ్ర ఇబ్బందులు పడుతూ, ఆయాసంతో జీవన్మరణ పరిస్థితిని ఎదుర్కొంటారని, వారికి లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు . క్షయ వ్యాధి కారణంగా ఊపిరితిత్తుల్లో కొంత భాగం దెబ్బతినడం, దగ్గులో రక్తం పడటం , ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి సమస్యలకు కూడా శస్త్రచికిత్స అవసరం కావచ్చని తెలిపారు . ప్రస్తుతం ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు ఆధునిక పద్ధతుల్లో శస్త్రచికిత్సలు చేస్తున్నామని చెప్పారు.మినిమల్ ఇన్వేసివ్ థొరాసిక్ సర్జరీ ద్వారా చిన్న కోతలతోనే ఊపిరితిత్తుల్లోని వ్యాధిగ్రస్త భాగాన్ని తొలగించే అవకాశం ఉందన్నారు . సాధారణంగా ఒకటి నుంచి రెండు సెంటీమీటర్ల పరిమాణంలో చిన్న కోతలతో శస్త్రచికిత్స చేయడం వల్ల రోగులు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.దీనికి మరింత ఆధునిక రూపంగా రోబోటిక్ థొరాసిక్ సర్జరీ అందుబాటులోకి వచ్చిందని,యశోద ఆసుపత్రిలో ఈ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. గతంలో ఊపిరితిత్తుల శస్త్రచికిత్స అంటే చాలా ప్రమాదకరమని భావించి రోగులు భయపడేవారని , ప్రస్తుతం ఆధునిక వైద్య సాంకేతికతతో ఈ శస్త్రచికిత్సలు సురక్షి  తంగా నిర్వహించగలుగుతున్నామని డాక్టర్ రోహన్ రెడ్డి పేర్కొన్నారు . సూర్యాపేట,ఖమ్మం ప్రాంతాల నుంచి కూడా పలువురు రోగులకు శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు . ప్రజలకు ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు ఉంటే భయపడకుండా నిపుణులైన వైద్యులను సంప్రదించాలని సూచించారు. కుటుంబ సభ్యులు,బంధువులు, స్నేహితుల్లో ఎవరికైనా ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలు ఉంటే ఈ సమాచారాన్ని వారికి చేరవేయాలని మీడియా ప్రతినిధులను కోరారు .ఊపిరితిత్తుల శస్త్రచికిత్సలు ఇకపై భయపడాల్సినంత ప్రమాదకరమైనవి కావు . ఆధునిక మినిమల్ ఇన్వేసివ్ , రోబోటిక్ థొరాసిక్ సర్జరీలతో సురక్షి  తంగా చికిత్స అందించవచ్చు అవసరమైన రోగులకు లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ కూడా సాధ్యమే. సరైన సమయంలో నిపుణులను సంప్రదిస్తే మెరుగైన చికిత్స అందించవచ్చు అని డాక్టర్ రోహన్ రెడ్డి తెలిపారు. యశోదా ఆసుపత్రి సీనియర్ మేనేజర్ శ్రీధర్ , అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు .




## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తు ఆహ్వానం

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాలలో 2026 2027 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపక పోస్టు భర్తీకి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ తెలిపారు. కామర్స్ విభాగంలో ఈ కామర్స్ పోస్టుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము అని తెలిపారు .అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులలోకనీసం 55 శాతం మార్కులతో ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు కనీసం 50!! మార్కులతో పీజీ ఉత్తీర్ణులై ఉండాలి. నెట్/సెట్/పి హెచ్ డి .అర్హత ఉన్నవారికి మరియు డిగ్రీ కళాశాలలో బోధన అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది. దరఖాస్తులు మరియు అవసరమైన సర్టిఫికెట్లతో కలిపి ఆగస్టు 22వ తారీకు సాయంత్రం నాలుగు గంటల లోపు శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాలలో సమర్పించాలి. ఇంటర్వ్యూలు ఆగస్టు 24 ఉదయము 10 గంటలకు శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాలలో నిర్వహిస్తారు.

## రాజీవ్ ఆశయ సాధన కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

### వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 20:**



భారత దేశ మాజీ ప్రధాని, భారతరత్న, అమరజీవి రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశ అభివృద్ధికి శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాల్లో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## బంజారా జేఏసీ ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత

**పాల్వంచ,ఆగస్టు 20, ప్రభాత వార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న తీజ్ ఉత్సవాలకు సంబంధించి బంజారా జేఏసీ ఆధ్వర్యంలో పాల్వంచ డీఎస్పీకి ఆహ్వాన పత్రికను మర్యాదపూర్వకంగా అందజేశారు. ఈ సందర్భంగా బంజారా జేఏసీ నాయకులు మాట్లాడుతూ,తీజ్ పండుగ బంజారా సంప్రదాయంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన పండుగ అని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే ఉత్సవాలకు డీఎస్పీ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేసినట్లు చెప్పారు. బంజారా జేఏసీ నాయకులు,తండాల ప్రతినిధులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎంహెచ్ఏ పోర్టల్స్‌లో జిల్లా పోలీసులకు రాష్ట్రస్థాయి గుర్తింపు

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 20 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులకు ఎంహెచ్ఏ పోర్టల్స్‌లో రాష్ట్రస్థాయి గుర్తింపు లభించింది. మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ ఆధ్వర్యంలోని ఎంఆర్ఎమ్, జీఆర్ఎమ్, సమన్వయ, సహయోగ్ వంటి ఆధునిక పోర్టల్స్‌ను సమర్థవంతంగా వినియోగిస్తూ



ఉత్తమ పనితీరు కనబరిచిన తెలంగాణ పోలీస్ యూనిట్లలో జిల్లా పోలీసులకు స్థానం దక్కింది. సమన్వయ కేటగిరీలో జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సైబర్ క్రైమ్ అధికారులు, సిబ్బందిని



అభినందించారు. సైబర్ నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ బాధితులకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు.

**విద్యార్థులకు సైబర్ అవగాహన**

యువతలో సైబర్ నేరాలపై అవగాహన పెంచేందుకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో స్పార్క్ క్లబ్ ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రియదర్శిని డిగ్రీ కళాశాల, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా మోసాలు, డిజిటల్ అరెస్టులపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాలపై అవగాహన కల్పించడంలో చురుకుగా పాల్గొంటున్న విద్యార్థులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎంహెచ్ఏ పోర్టల్స్‌లో జిల్లాకు లభించిన గుర్తింపు పోలీసు అధికారులు, సైబర్ క్రైమ్ సిబ్బంది సమిష్టి కృషికి నిదర్శనమని ఎస్పీ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో సైబర్ నేరాల నియంత్రణకు మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో సైబర్ సెల్ సీఐ



జితేందర్, ఎస్సై జుబేదా బేగం, సైబర్ సెల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### భారతదేశ ఖ్యాతిని అంతర్జాతీయంగా

# ఇనుమడింపజేసిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ

### డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ టౌన్, ప్రభాతవార్త, ఆగస్టు 20:**

టెక్నాలజీ రంగంలో భారతదేశ ఖ్యాతిని అంతర్జాతీయంగా చాటిచెప్పిన మహానాయకుడు రాజీవ్ గాంధీ అని డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా గురువారం పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక రాజీవ్ కూరగాయల మార్కెట్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ భారతదేశ సాంకేతికతకు ఆధునిక



పునాదులు వేసి, దేశంలోనే అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చిన ఘనుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన నేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఆయన కుమారుడు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే కాంగ్రెస్ కార్యకర్తల ధ్యేయం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కాల్వ భాస్కర్ రావు, కాంగ్రెస్ నాయకులు ఎస్.ఐ. జలీల్, మహిపతి రాములింగం, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న గౌడ్, నూకల రంగారావు, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, సాదం రామకృష్ణ, వై. వెంకటేశ్వరరావు, దారా చిరంజీవి, కాపర్తి వెంకటాచారి, బాలినేని నాగేశ్వరరావు, ఎస్.వి.ఆర్.కె. ఆచార్యులు, కటుకూరి శేఖర్, గంధం నరసింహారావు, మస్నా శ్రీనివాసరావు, సామా వెంకటరెడ్డి, చౌగాని పాపారావు, బూసి శ్రీను, లక్ష్మణ్, ఓలపల్లి రాంబాబు, లింగ్యా, షేక్ బాషా, బ్యాంక్ చారి, డిష్ నాగేశ్వరరావు, బోగిని సందీప్, ఎలకా నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ నాయకులు శివ, సందు ప్రభాకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకి ఎల్హెచ్పీఎస్ ఫిర్యాదు

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త:**

లంబాడీలపై అనుచిత వ్యాఖ్యలు లంబాడీల మనోభావాలను ఆత్మ గౌరవాన్ని పండుగలను లంబాడీల ఆధ్యాత్మిక గురువులను కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజు కి ఫిర్యాదు చేసారు. ఈనెల 9న ఆదివాసి దినోత్సవం సంస్కృతిక సభ పేరుతో కొత్తగూడెం ప్రకాశం మైదానంలో జరిగిన సభలో తెలంగాణ రాష్ట్ర మంత్రి అయిన సీతక్క ఆర్టికల్ 164(3) ప్రకారం పక్షపాతం,రాగద్వేషాలు లేకుండా మంత్రిగా కొనసాగుతానని మంత్రిగా ప్రమాణం చేసి లంబాడీలను అణగదొక్కాలనే విధంగా



వ్యవహరించడం రాజ్యాంగ విరుద్ధమని ఈ సందర్భంగా న్యాయవాది లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ బాణోత్ మాట్లాడుతూ మైపతి అరుణ్ కుమార్, లంబాడీల సంస్కృతి పండుగలను అవమానపరిచేలా లంబాడోళ్లు అని ఏకవచనంతో మాట్లాడడం ఐటీడీపి లు నేలమట్టం చేస్తా అనడం అమాయక గిరిజనులను రెచ్చగొట్టే చర్య అని గిరిజన తెగలను రెచ్చగొడుతూ ఏజెన్సీలో గొడవలకు మూల కారకుడు అవుతున్నాడని చుంచు రామకృష్ణ అనే అతను ఒక ప్రభుత్వ ఉద్యోగిగా చలామణి అవుతు లంబాడీల మనోభావాలు దెబ్బ తినే విధంగా వెంకటేశ్వర స్వామికి అత్యంత ప్రియ భక్తుడు అయిన లంబాడీల ఆరాధ్యుడు హాథీరాం బావాజీ గురించి అవహేళన పరుస్తూ మాట్లాడడం సరికాదని అన్నారు. ఆర్టికల్ 51ఏ(ఎఫ్),ఆర్టికల్ 19(2) రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని వీరి వల్ల శాంతియుతంగా ఉంటున్న ఏజెన్సీ ప్రాంతాల్లో అన్నదమ్ముల ఉన్న గిరిజన తెగల మధ్య గొడవలు జరుగుతున్నాయని వీరిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి తరఫున జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య మంగీలాల్ నాయక్ జిల్లా ప్రెసిడెంట్ మోహన్ నాయక్, బోడ కృష్ణ నాయక్ ,జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ నాయక్ , జిల్లా కార్యదర్శి నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జీఎం ను కలిసిన ఏఐటీయుసి నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 20:**



మణుగూరు ఏరియాలోని సింగరేణి పెట్రోల్ బంక్‌ను పునరుద్ధరించి కార్మికులు, అధికారులకు నాణ్యమైన పెట్రోల్ సౌకర్యాన్ని యథావిధిగా అందించాలని ఏఐటీయుసి బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్ కోరారు. గురువారం మణుగూరు ఏరియా జిఎం దుర్గం రామచందర్ కు నాయకులు ఈ మేరకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంక్ నిలిపివేయడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అలాగే భారత్ గ్యాస్ తరహాలోనే హెచ్‌పి గ్యాస్ రీఫిల్లింగ్ బుకింగ్ పరిమితిని 45 రోజుల నుంచి 21 రోజులకు తగ్గించాలని కోరారు. పెట్రోల్, గ్యాస్ సరఫరా కార్మికుల కుటుంబాలకు అత్యంత నిత్యావసరమని, యాజమాన్యం తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వరరావు, జిఎం కమిటీ మెంబర్ ఆవుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## హై కోర్టు తీర్పు పట్ల హర్షం. సంబరాల్లో బిఆర్ఎస్ శ్రేణులు



**అశ్వాపురం, ప్రభాతవార్త ఆగస్టు 20:**

పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఇటీవల పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఎఫ్ఐఆర్ కొట్టివేస్తూ తీర్పునివ్వటంపై అశ్వాపురం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ తమ నాయకుడికి అనుకూలంగా తీర్పు రావటంతో సంబరాల్లో మునిగి తేలారు. రేగా కాంతారావుపై మోపిన అభియోగాలను హైకోర్టు కొట్టివేయడంతో నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని గౌతమి నగర్ కాలనీ గేట్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంబరాల్లో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనుకూలంగా తీర్పు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ మాట్లాడుతూ రేగా కాంతారావు పై ఎవరండీ అభియోగాలు చేసిన ఉన్నత న్యాయస్థానం లో చివరికి న్యాయమే గెలిచిందని, రేగా కాంతారావుకు అనుకూలంగా తీర్పు రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లుమల్లారెడ్డి, సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జున రావు, సూది రెడ్డి గోపాలకృష్ణారెడ్డి, ఈదర సత్యనారాయణ, యువజన అధ్యక్షులు గద్దల రామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్.

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 20:**

అశ్వాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ బానోత్ సదర్ లాల్ సందర్శించి, వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మాట్లాడుతూ, ఈ కేంద్రం క్లస్టర్ పరిధికి చెందిన 64 మంది ఆశా కార్యకర్తలు, 24 మంది ఎఎన్ఎం లు ఇక్కడికి వస్తుంటారని తెలిపారు. అలాగే 2 అంబులెన్సులు అందుబాటులో ఉన్నాయని, నెలకు సుమారు 10 ఉచిత డెలివరీలు జరుగుతున్నాయని, రోజుకు సుమారు 100 మంది రోగులు వైద్య సేవల కోసం వస్తుంటారని వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీటి సరఫరా లేకపోవడం, హెవీ వాటర్ ప్లాంట్ నీటితో పాటు మిషన్ భగీరథ నీరు కూడా రాకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని సిబ్బంది తెలిపారు. పైప్‌లైన్ సుమారు 3 అడుగుల లోతులో జామ్ అయినట్లు వివరించారు. అలాగే టాయిలెట్లు బ్లాక్ అయి, నీళ్ల పోకపోవడంతో రోగులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్యలను పరిశీలించిన సర్పంచ్ బానోత్ సదర్ లాల్ నీటి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, అలాగే కొత్త టాయిలెట్ల నిర్మాణం కోసం సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో స్థానిక డాక్టర్ రామలక్ష్మి, ఉప సర్పంచ్ తుళ్లూరి ప్రకాష్ రావు, పంచాయతీ కార్యదర్శి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు20:**

భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భారతదేశాన్ని సాంకేతిక, ఆధునిక ప్రగతి వైపు నడిపిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, టెలికామ్ విప్లవం, నవోదయ విద్యాలయాల ఏర్పాటు వంటి నిర్ణయాలు ఆయన దూరదృష్టికి నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి చేయూత

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 20:**



మణుగూరు ఏరియా సింగరేణి స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ఆర్. నాగసింధుజ అనే విద్యార్థినికి కోడిపల్లి శ్రీనివాస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ తరఫున విద్యా, బస్సు ఫీజుల మొత్తం సాయాన్ని గురువారం అందించారు. ఇటీవలే తండ్రిని కోల్పోయిన నాగసింధుజ స్కూల్, బస్సు ఫీజుల మొత్తాన్ని హెడ్మాస్టర్ ఆర్. కళ్యాణికి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు, హెచ్ఎంఎస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాగసింధుజకు పదో తరగతి ఫీజును కూడా సంస్థ ద్వారానే భరిస్తామని తెలిపారు. తన భర్త దివంగత కోడిపల్లి శ్రీనివాస్ ఆశయ సాధనకు అనుగుణంగా, ఆయన పేరిట ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోఅతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 20:**



మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి కామర్స్ (బి ఎఫ్ ఎస్ ఐ) సబ్జెక్టులో ఖాళీగా ఉన్న ఒక అతిథి అధ్యాపక పోస్టుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ యర్నం చిన్నప్పయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కామర్స్‌లో కనీసం 55 మార్కులతో పీజీ ఉత్తీర్ణులై ఉండాలని, నెట్, సెట్, పీహెచ్ డి అర్హత, బోధనానుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హత, అనుభవ ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులతో కూడిన దరఖాస్తులను ఆగస్టు 22 సాయంత్రం 4:00 గంటలలోపు మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో సమర్పించాలి. ఎంపికైన వారికి ఈ నెల 24 ఉదయం 11:00 గంటలకు కొత్తగూడెంలోని ఎస్.ఆర్. ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆయన కోరారు.






## చిన్నారులకు ఇష్టమైన ఆహారాన్ని అందించాలి



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 20:**

చిన్నారులకు ఇష్టమైన ఆహారాన్ని సాయంత్రం వేళల్లో అందించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ అన్నారు. ఆయన మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురంలో ఉన్న బాలల సదనం,



ప్రాథమికోన్నత పాఠశాల (ఎంపియూపీఎస్ ), అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలల సదనంలో విద్యార్థుల గదులు, వంటశాల, తాగునీరు, మరుగుదొడ్ల పరిశుభ్రతను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన ఫ్యాన్లు, లైట్లు, ఎలక్ట్రికల్ మరమ్మతులతో పాటు డైనింగ్ టేబుళ్లు, కుర్చీలు వెంటనే ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, తహసీల్దార్ అద్దంకి నరేష్‌లను ఆదేశించారు. విద్యార్థుల యోగక్షేమాలు, రోజువారీ మెనూ వివరాలను అడిగి తెలుసుకున్న సబ్ కలెక్టర్ అనంతరం ఎంపీయూపీఎస్ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలతో నేలపై కూర్చొని సరదాగా ముచ్చటించారు. అంగన్వాడీలో పౌష్టికాహార పంపిణీపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన సదస్సు



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 20:**

ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సీ ) ఆధ్వర్యంలో దోమల ద్వారా వ్యాపించే సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. అనంతరం బిసి బాలుర వసతి గృహంలో ఆర్‌బిఎస్‌కె వైద్యురాలు డాక్టర్ ఉమాదేవి సమక్షంలో వైద్య శిబిరం నిర్వహించి, విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వసతి గృహంలోని వంటశాలను పరిశీలించి, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ డి. పరంగిణి, పబ్లిక్ హెల్త్ నర్స్ సత్తెమ్మ, హెల్త్ అసిస్టెంట్లు రాంప్రసాద్, కృష్ణ, ఏఎన్ఎమ్ సుమ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కను నాటి బిడ్డలా సంరక్షించాలి

**ఇల్లందు అర్బన్, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో ఉన్న ప్రభుత్వ యూపీఎస్ పాఠశాల ఆవరణలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర మొక్కలు నాటి విద్యార్థులతో కలిసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెట్లు లేకపోతే మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. మొక్కలు పెంచడం ద్వారా వర్షాలు సమృద్ధిగా కురవడంతో పాటు కాలుష్యం తగ్గుతుందని తెలిపారు. మొక్కలు కార్బన్



డయాక్సైడ్‌ను గ్రహించి ప్రాణవాయువైన ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దానిని తమ బిడ్డలా సంరక్షించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ సందీప్ మాట్లాడుతూ ఇల్లందు పట్టణాన్ని హరిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ శాఖ కృషి చేస్తోందన్నారు. పట్టణ ప్రజలు కూడా మొక్కల సంరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ కోర్లపాటి శివ కిరణ్, 1వ వార్డు కౌన్సిలర్ సైదా మియా, పట్టణ మహిళా అధ్యక్షురాలు స్వరూప, మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అతహర్, పాఠశాల ఉపాధ్యాయులు జి. భాగ్యరాజు, వినోద, మల్లేశ్వరి, కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ కోరి, సతీష్, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 21 ఫిట్‌లో స్థలం కేటాయించాలి

**ఇల్లందు అర్బన్, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

ప్రభుత్వం నిర్మిస్తున్న సమీకృత పాఠశాలను 21 ఫిట్ ప్రాంతంలో నిర్మించాలని సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు కోరారు. తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన నేపథ్యంలో రెవెన్యూ అధికారులు గురువారం 21 ఫిట్ ప్రాంతంలోని సింగరేణి, అటవీ శాఖకు సంబంధించిన స్థలాలను పరిశీలించారు. సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ సమీకృత పాఠశాలను 21 ఫిట్ ప్రాంతంలో నిర్మించాలని మొదటి నుంచీ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. గతంలో పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వం ఎంపిక చేసిన



స్థలంలో వివాదం తలెత్తడంతో పనులు నిలిచిపోయాయని చెప్పారు. దీంతో 21 ఫిట్ ప్రాంతంలో అందుబాటులో ఉన్న స్థలాన్ని పరిశీలించి పాఠశాల నిర్మాణానికి కేటాయించాలని పలుమార్లు తహసీల్దార్‌లను కలిసి వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. 21 ఫిట్ ప్రాంతంలోని స్థలం పాఠశాల నిర్మాణానికి అనువుగా ఉందని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు ప్రధాన రహదారికి సమీపంలో ఉండటం వల్ల రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. స్థల పరిశీలనకు వచ్చిన అధికారులు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, 21 ఫిట్ ప్రాంతంలోనే సమీకృత పాఠశాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు.

# ప్రజల వద్దకే రక్త పరీక్షలు హెచ్‌ఐవీపై అవగాహన

**ఇల్లందు, ఆగస్టు 21, ప్రభాతవార్త:**

హెచ్‌ఐవీ, హెపటైటిస్‌బి వంటి వ్యాధులను తొలిదశలోనే గుర్తించి ప్రజలకు అవసరమైన వైద్య సూచనలు అందించేందుకు ఇల్లందు ఐసీటీఎస్ కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక రక్త పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని 23వ వార్డు, 24 ఏరియాలో గురువారం ప్రధాన కూడళ్ల వద్ద ప్రజల నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించారు ఐసీటీఎస్ కేంద్రం సిబ్బంది ప్రజల వద్దకే వెళ్లి రక్త నమూనాలను సేకరించి, అవసరమైన పరీక్షలు నిర్వహించినట్లు ఓఆర్‌డబ్ల్యూలు రెహమత్, ఎస్తర్ రాణి తెలిపారు. పరీక్షల ఫలితాలను సంబంధిత వ్యక్తులకు తెలియజేసి, అవసరమైన వైద్య



సూచనలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హెచ్‌ఐవీ వ్యాప్తిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా అసురక్షిత లైంగిక సంబంధాల వల్ల హెచ్‌ఐవీ వ్యాప్తి చెందే అవకాశాలున్నందున అపరిచిత వ్యక్తులతో లైంగిక సంబంధాల సమయంలో తగిన రక్షణ చర్యలు పాటించాలని సూచించారు. అనుమానం ఉన్న వారు సకాలంలో పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధిని దాచిపెట్టకుండా వైద్య సలహా పొందాలని అవగాహన కల్పించారు. ప్రాజెక్టు మేనేజర్ వెంకటేశ్వర్లు సూచనల మేరకు ప్రతిరోజూ ఒక్కో ఐసీటీఎస్ కేంద్రం పరిధిలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడంతో పాటు, హెచ్‌ఐవీ, హెపటైటిస్‌బి వంటి వ్యాధులను ముందస్తుగా గుర్తించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

టేకులపల్లిలో దివంగత భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్ హాజరై బోడు సెంటర్ లోనే విగ్రహానికి దండేసి కార్యకర్తలతో నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్కినేని శ్యామ్ కాంగ్రెస్ నాయకులు కాలే ప్రసాద్ బోడ మంగీలాల్ నాయక్ రెడ్యానాయక్ పోషాలు బద్రు కృష్ణార్జునరావ్ లక్ష్మయ్య సుధాకర్ వెంకన్న అప్రోచ్ హనుమంతు సైదులు వినయ్ లవ కుమార్ ఉమేష్ శేఖర్ పాల్గొన్నారు

## రోడ్లపై సంచరిస్తున్న గోవులను బందుల దొడ్డికి తరలింపు

**సారపాక, ప్రభాతవార్త:**

ప్రధాన రహదారులపై విచ్చలవిడిగా సంచరిస్తున్న గోవులతో ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రభాత వార్తాపత్రికలో బుధవారం రోడ్లపై గోవుల సంచారం మరో ప్రమాదం అనే శీర్షిక న ప్రచురితమైన కథనానికి సారపాక మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించింది.ప్రజల సమస్యను పరిగణనలోకి తీసుకున్న పంచాయతీ పాలకవర్గం వెంటనే చర్యలు చేపట్టి రోడ్లపై సంచరిస్తున్న గోవులను పంచాయతీ సిబ్బంది సహకారంతో గుర్తించి బందెల దొడ్డికి తరలించింది. ప్రధాన రహదారులపై గోవులు సంచరించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. గోవుల యజమానులు తమ పశువులను రోడ్లపై విచ్చలవిడిగా వదిలి పెట్టకుండా బాధ్యతగా సంరక్షించాలని పంచాయతీ అధికారులు సూచించారు. బందెల దొడ్డికి తరలించిన గోవులను గుర్తించి, పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించి తీసుకెళ్లాలని యజమానులకు సూచించారు. వార్తాపత్రికలో వచ్చిన కథనంపై తక్షణమే స్పందించి చర్యలు చేపట్టిన సారపాక మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గానికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విధంగా గ్రామపంచాయతీ పరిధిలోని ఇతర ప్రజా సమస్యలపైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని కోరుతున్నారు.




## 21న విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజావేదిక

**ఇల్లందు, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

విద్యుత్ వినియోగదారుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక-1 (సీజఅరెఫ్ 1), వరంగల్ ఆధ్వర్యంలో ఇల్లందు లో ప్రజావేదిక నిర్వహించనున్నారు. ఈ నెల 21న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్ సెక్షన్ పరిధిలో ఈ కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఫిర్యాదులను పరిష్కార వేదిక దృష్టికి తీసుకువచ్చి న్యాయం పొందేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరా, బిల్లులు, మీటర్లు, కనెక్షన్లు తదితర సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సమర్పించవచ్చని తెలిపారు. వినియోగదారులు తమ సమస్యలకు సంబంధించిన వివరాలు, అవసరమైన పత్రాలతో ప్రజావేదికకు హాజరై పరిష్కారం పొందాలని అధికారులు కోరారు.

## గోలియ తండాలో వైద్య శిబిరం



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలం గోలియ తండా గ్రామ్ పంచాయతీ పరిధిలో సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్ కంచర్ల వెంకటేష్ నిర్వహించారు ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామ ప్రజలకు క్షయ వ్యాధి టిబి లక్షణాల నివారణ చికిత్స టీవీ పూర్తి అనే అంశాలపై అవగాహన కల్పించారు రెండు వారాలకు పైగా దగ్గు జ్వరం బరువు తగ్గడం రాత్రిపూట చెమటలు వంటి లక్షణాలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే టిపి పరీక్షలు చేపించుకోవాలని అవగాహన కల్పించారు శిబిరంలో టీవీ అనుమానిత వ్యక్తులను గుర్తించి వారి నుండి తెమ్మడ నమూనా సేకరి సేకరించి వైద్య పరీక్షలు నిర్వహించారు టీబీ రహిత భారత సమాజాన్ని డాక్టర్ కంచర్ల వెంకటేష్ అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ లకావత్ నాక హెల్త్ నర్స్ చంద్రకళ ఆరోగ్య విస్తరణ అధికారి బట్టు పున్నమయ్య నివారణ అధికారి శంకర్ ఎక్సిరెడ్డి శ్రీనివాస్ పుష్పరాజ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీపీఎస్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నారుల విద్యాభ్యాసాన్ని పునాది స్థాయి నుంచే బలోపేతం చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గురువారం బూర్గంపహాడ్ మండలంలోని ఉప్పసాక స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని రాజీవ్‌నగర్ జీపీఎస్ పాఠశాలను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మమేకమైన ఆయన కొంతసేపు ఉపాధ్యాయుడి పాత్రలో, అనంతరం విద్యార్థి పాత్రలో ఉంటూ ఉద్దీపకం వర్క్‌బుక్లోని అంశాలపై పిల్లలను ప్రశ్నించారు. విద్యార్థులు చతుర్వేద ప్రక్రియలు, గుణకారాలు, భాగహారాలు తదితర అంశాలను సులభంగా సమాధానం చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థికి ఉద్దీపకం వర్క్‌బుక్‌లోని అంశాలపై పూర్తి అవగాహన కల్పించాలని, వర్క్‌బుక్‌ను ప్రతిరోజూ క్రమం తప్పకుండా నిర్వహించేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని రాహుల్ సూచించారు. ఉద్దీపకం వర్క్‌బుక్1, 2 ద్వారా విద్యార్థుల అభ్యాస సామర్థ్యం గణనీయంగా మెరుగుపడిందని తెలిపారు. ఉద్దీపకం వర్క్‌బుక్3లో పోటీ పరీక్షలకు ఉపయోగపడే సాధారణ జ్ఞాన అంశాలతో పాటు మహనీయుల జీవిత చరిత్రలు, వ్యాసాలు, కంప్యూటర్ పరిజ్ఞానం, చంద్రయాన్, రోబోటిక్స్, భారతీయ సంస్కృతి, వ్యవసాయ విధానాలు, వివిధ అధికారుల వివరాలు వంటి అంశాలను పొందుపరిచినట్లు తెలిపారు. విద్యార్థులు స్వయంగా ఓఎంఆర్ షీట్ పూరించేలా ఉపాధ్యాయులు వారికి సులభమైన పద్ధతుల్లో బోధించాలని సూచించారు. వి ప్రతి చిన్నారి ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు.

# విశేష ప్రతిభ కనబర్చిన మండల పిఇటి పద్దం ప్రసాద్

**దమ్మపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త:**

దమ్మపేట గిరిజన సంక్షేమ పాఠశాలలో పీఈటీగా పనిచేస్తున్న పద్దం ప్రసాద్ క్రీడారంగంలో విశేష ప్రతిభ కనబరుస్తున్నారు. పీఈటీగా విధులు నిర్వహిస్తూనే ఒకవైపు కోచ్‌గా, మరోవైపు క్రీడాకారుడిగా రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రసాద్ ఆర్చరీ కోచ్‌గా, క్రీడాకారుడిగా వివిధ ప్రాంతాల్లో జరిగిన పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారు. జాతీయస్థాయి ఆర్చరీ పోటీల్లో 21 సార్లు పాల్గొని 11 బంగారు, నాలుగు వెండి, మూడు కాంస్య పతకాలు సాధించారు. పద్దం ప్రసాద్ 2005లో అప్పటి ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్ గిరిధర్ చేతుల మీదుగా ఉత్తమ క్రీడాకారుడిగా ప్రశంసాపత్రం అందుకున్నారు. 2018లో తెలంగాణ గిరిజన గురుకుల సొసైటీ కార్యదర్శి ఆరఎస్ ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా ఉత్తమ



వ్యాయామ ఉపాధ్యాయుడిగా ప్రశంసాపత్రం పొందారు. అదే ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఐటీడీఏ పీవో ప్రమీల సత్పతి చేతుల మీదుగా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ప్రశంసాపత్రం అందుకున్నారు. 2019 గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్ షైనీ చేతుల మీదుగా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ప్రశంసాపత్రం పొందారు. ప్రసాద్ కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సును విశిష్ట ప్రతిభతో పూర్తి చేశారు. కోల్‌కతాలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శిక్షణ కేంద్రంలో ఆర్చరీ కోచ్‌గా ప్రత్యేక శిక్షణ పొందారు. 2018లో జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో సాహస క్రీడల్లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. 2017లో హైదరాబాద్‌లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ పొందారు. వ్యాయామ ఉపాధ్యాయుడిగా, కోచ్‌గా పద్దం ప్రసాద్ అనేక విజయాలు సాధించారు. ఇప్పటివరకు ఆయన శిక్షణలో 16 మంది క్రీడాకారులు జాతీయస్థాయిలో, 100 మందికి పైగా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో వివిధ క్రీడల్లో ప్రతిభకనబర్చారు.




## విద్యార్థులు నోట్‌బుక్స్, బ్యాగులు పంపిణీ

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త:**



స్థానిక ఎమ్మెల్యే జారె ఆదేశాల మేరకు అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, నోట్‌బుక్స్, షూస్ పంపిణీ చేశారు. వీటిని స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ చేతుల మీదుగా పంపిణ చేశారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రతీ ఒక్కవిద్యార్థి కష్టపడి చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ ఆశయాలు స్ఫూర్తిదాయకం

**దమ్మపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త:**



మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ఆశయాలు స్ఫూర్తిదాయకమని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం గండుగులపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి మట్లాడుతూ.. ఆధునిక భారతావనికి దిశానిర్దేశం చేసిన దార్శనిక నాయకుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశాన్ని ఆధునికత వైపు తీసుకెళ్లడంలో ఆయన చూపిన దూరదృష్టి, తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు. ప్రత్యేకంగా దేశంలో ఐటీ, టెలికాం, సాంకేతిక రంగాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ బలమైన పునాదులు వేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేశాన్ని 21వ శతాబ్దం వైపు నడిపించాలనే లక్ష్యంతో రాజీవ్ గాంధీ పనిచేశారని జారె తెలిపారు. ఆయన ఆలోచనలు, ఆశయాలు నేటి తరానికి కూడా మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు కక్కిరాల రమేష్, చిన్నశెట్టి యుగంధర్, గోపి, పగడాల రాంబాబు, కారుమంచి విజయ్, పెరుమాళ్ళ కృష్ణ, పిట్టల శ్రీను, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలపై సిడిపిఓకు వినతి

**దమ్మపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త:**

అంగన్‌వాడీ టీచర్‌లు ఎదుర్కొంటున్న సమస్యలపై గురువారం సిఐటియు ఆధ్వర్యంలో సిడిపిఓ హేమసత్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ పేద ప్రజలకు సరైన పౌష్టికాహారం అందించాలని అనే లక్ష్యంతో ఐసిడిఎస్ ఏర్పడిందని అన్నారు. కానీ మండలంలో అన్ని గ్రామాల్లో అంగన్వాడి సెంటర్స్ కు శాశ్వత భవనాలు లేవని సగం పైగా అద్దె భవనాల్లోనే అంగన్వాడి సెంటర్స్ నిర్వహిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలో మోడీ ప్రభుత్వం నూతన విద్యా విధానం లో భాగంగానే అద్దె భవనాల్లో నడిచే సెంటర్లకు శాశ్వత భవనాలు నిర్మించకుండా ప్రభుత్వ పాఠశాలలకు తరలించాలని రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయం నుండి సర్క్యులర్ జారీచేయడం అన్యాయమని అన్నారు. ప్రైవేట్ అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న కేంద్రాలకు సంవత్సరం నుండి సెంటర్ అద్దెలు ప్రభుత్వం విడుదల చేయలేదని వెంటనే సెంటరు అద్దెలు, గ్యాస్ బిల్లులు, కూరగాయలు బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, జ్యోతి, జయ, గౌసియా, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ పారిశుద్ధ్య, అభివృద్ధి కార్యక్రమాలపై కీలక తీర్మానాలు

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై గురువారం పలు కీలక తీర్మానాలు ఆమోదించారు. ప్రధానంగా దుర్వాసన, ప్రజారోగ్య సమస్యలు తలెత్తకుండా చికెన్ వ్యర్థాలను సక్రమంగా సేకరించి వేలం పాట ద్వారా విక్రయించాలని నిర్ణయించారు. దీనివల్ల మున్సిపాలిటీకి ఆదాయం కూడా సమకూరుతుంది. పట్టణంలో పచ్చదనం పెంపొందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని కౌన్సిల్ తీర్మానించింది. నాటిన మొక్కలకు నిరంతరం నీరు పోయడం, కలుపు తొలగించడం కోసం ఇద్దరు కార్మికులను 3 నెలల కాలానికి తాత్కాలికంగా నియమించుకునేందుకు అనుమతి ఇచ్చారు. ఈ కార్యక్రమాలన్నింటినీ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జూపల్లి శశికళ, కమిషనర్ తూడి దిలీప్ రెడ్డి, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, అకౌంటెంట్ మక్కెళ్ళ చిన్న బాబు, వివిధ వార్డుల కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు బెంచీల వితరణ

**దమ్మపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త:**

మండలంలోని మందలపల్లి ఎస్సీ కాలనీలో గల ప్రైమరీ స్కూల్‌కు సత్తుపల్లి ఎలఐసి ఆఫీస్‌లో పనిచేస్తున్న సిఎలఐఎ ఆధ్వర్యంలో రిటైర్డ్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ మధుబాబు ఆర్థిక సహకారంతో ఐదు బెంచీలను వితరణగా అందజేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో రాచూరి వేణుగోపాలరావు, దొడ్డాకుల గోపాలరావు, గోలి శ్రీనివాసరెడ్డి, పిచ్చయ్య, సత్యనారాయణ, బేతి సత్యవాణి, తిరుపతిరావు, ముత్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రిలయన్స్ జియోలో 10 ఉద్యోగాలు

### కొత్తగూడెంలో జాబ్ మేళా

**కొత్తగూడెం , ప్రభాతవార్త, ఆగస్టు 20:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నిరుద్యోగ యువకులకు జిల్లా ఉపాధి కల్పనా శాఖ శుభవార్త తెలిపింది. రిలయన్స్ జియో కంపెనీలో ఆదిలాబాద్, బెల్లంపల్లి, కామారెడ్డి, ఖమ్మం ప్రాంతాలలో వివిధ విభాగాల్లో పనిచేయుటకు 10 ఖాళీలను భర్తీ చేసేందుకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి కొండపల్లి శ్రీరామ్ తెలిపారు. ఈ జాబ్ మేళా ఈ నెల 22/08/2026 నాడు ఉదయం 10 గంటలకు కొత్తగూడెంలోని ఎంపీడీవో ఆఫీస్, బాబు క్యాంప్, రామాలయం గుడి ఎదురుగా నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగ వివరాలు: కంపెనీ: రిలయన్స్ జియో పోస్టు: నెట్ వర్క్ డిప్లొమా ఇంజనీర్ ట్రైనీ (మేల్ మాత్రమే) ఖాళీలు: 10 అర్హత: డిప్లొమా (నిదిని/నినిని) 2023, 2024, 2025, 2026 పాస్ అయిన ఫ్రెషర్స్ వయస్సు: 18 నుండి 25 సంవత్సరాలు జీతం: రూ.12,000 నుండి రూ.25,000 వరకు పని ప్రదేశం: ఆదిలాబాద్, బెల్లంపల్లి, కామారెడ్డి, ఖమ్మంఅర్హత గల అభ్యర్థులు ఉదయం 10 గంటల నుంచే తమ సర్టిఫికెట్స్, జిరాక్స్ కాపీలతో వచ్చి ఇంటర్వ్యూకు హాజరై తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు రిలయన్స్ జియో హెచ్ నెంబర్ 9391539320 ను సంప్రదించాలని తెలిపారు.

# రాజీవ్ గాంధీ ఆశయాలు..ఆలోచనలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం.

.ఏన్కూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త

:రాజీవ్ గాంధీ ఆశయాలు..ఆలోచనలు..నేటి యువతకు స్ఫూర్తిదాయకమని..వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుగ్గులోతు లచ్చిరాం నాయక్ అన్నారు. ఏన్కూరులో రా జీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను.. స్వర్ణ నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి నాయకులు.. కార్యకర్తలకు పంపిణీ చేశారు. లచ్చిరాం నాయక్ మాట్లాడుతూ భారత దేశాన్ని సన్మార్గంలో నడిపించిన మహానుభావుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కొనియాడారు.ఇక రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా.



.ఐటీ..విద్య.. టెలికాం..రక్షణ..వాణిజ్య..సంస్కరణలు ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. స్థానిక సంస్థలలో మహిళలకు 33 శాతం రి జర్వేషన్..యువతకు 18 ఏండ్లకే ఓటు హక్కు కల్పించడ ము వంటి నిర్ణయాలు రాజీవ్ గాంధీ హయాంలోనే తీసుకున్నవే అని గుర్తు చేశారు. .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కొ వ్వుల ప్రభావతి రెడ్డి, తంబళ్ల సామేలు,వ్యవసా య మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య లాలు నాయక్,చందమామ నరసింహారావు,పఠాన్ మజీద్ ఖాన్,కని శె ట్టి వెంకన్న,అత్తులూరి కోటా చారి,బండెల ప్రకాష్,దిద్దుకూరి భాస్కర రావు,వాసిరెడ్డి సత్యనారాయణ,వరశంకర్ ప్ర సాద్,పంతగాని నరేష్,కుంచపు నరసింహారావు,భూక్య మురళి,పాపిని రామారావు,భూపతి సత్యం, తోపాటు కాంగ్రె స్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మినీ జాబ్ మేళాలో 50 మందికి ఉద్యోగ అవకాశాలు

ావైరా టౌన్ ఆగస్టు 20 (ప్రభాతవార్త)

వైరా నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవతో నిర్వహించిన మినీ జాబ్ మేళా విజయవంతంగా జరిగింది. గురువారం ఉదయం మినీ జాబ్ మేళాను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించగా, వివిధ కంపెనీల ప్రతినిధులు నిర్వహించిన ఇంటర్వ్యూలకు నియోజకవర్గంలోని పలువురు నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారు. ఇందులో భాగంగా 25 మంది యువతీ యువకులకు అక్కడికక్కడే ఆఫర్ లెటర్లు అందజేయగా, మరో 25 మంది అభ్యర్థులకు వివిధ కంపెనీల నుంచి



కాల్ లెటర్లు అందజేయడం జరిగింది. మొత్తం 50 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఈ మినీ జాబ్ మేళా ద్వారా ఐ సి ఐ సి ఐ బ్యాంక్, ఎస్బిఐ టెలి కాలర్స్, శుభగ్రత ప్రాజెక్ట్స్, ఈనాడు ప్రాజెక్ట్స్, రామోజీ ఫిలిం సిటీ, ఆదిత్య బిర్లా గ్రూప్, నిధి ఐటి కంపెనీల్లో తదితర సంస్థల్లో యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన యువతీ యువకులు మాట్లాడుతూ. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవ తీసుకుని వివిధ కంపెనీల యాజమాన్యాలతో మాట్లాడి నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఎంతో ఆనందంగా ఉందని, తమకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేపడుతున్న కార్యక్రమాలపై యువత హర్షం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతి యువకులు ఈ మినీ జాబ్ మేళాలో పాల్గొన్నారు.

# 27న ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల ధర్నాను విజయవంతం చేయండి.

ఏన్కూరు,ఆగస్టు 20, ప్రభాత వార్త

:ఈనెల 27వ తేదీన ఉద్యోగ..ఉపాధ్యాయ సంఘాల టీజీ జేఏసి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముందు చేప డుతున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని యూటీ ఎఫ్ జిల్లా కార్యదర్శి డీ ఎస్.నాగేశ్వరరావు కో రారు . తిమ్మారావుపేట.. బురద రాఘవాపురం..ఏన్కూరు కాంప్లెక్స్ నందు నల్ల బ్యాడ్జీల తో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. బి.రామ్ చం ద్..మూడ్ పుల్లయ్య.. త్తుల వెంకటేశ్వ ర్లు.. హాతీరామ్.. బి.సేవియా నరస య్య అధ్యక్షతన జరిగిన వివిధ కార్యక్రమంలో డీఎస్.నాగేశ్వరరావు మాట్లాడు తూ.. జూన్ రెండున ఉపాధ్యాయ..ఉద్యోగుల సమస్యలను పరి ష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు.రెండు నెలలు



గడిచిన ప్రధాన డిమాండ్లు పరిష్కార ము కాలేద న్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం ఈహెచ్ఎస్ సక్రమంగా అమలు కాకపోవడంతో ఉద్యోగులు..ఉపాధ్యా యులు.. పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. .విద్యాశాఖలో రేషలైజేషన్ కు సంబంధించిన జీవో 25ను సవరించాలని..టీచర్ల ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించి అమలు చేయాలని..టీ చర్ల బదిలీలు..పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని..గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పండిట్స్..పిఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించాలని.. సీఆర్ టీ ల సర్వీసును క్రమబద్ధీకరించా లని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆగస్టు 27వ తేదీన జిల్లా కేంద్రాల్లో ధర్నాలు..సెప్టెంబర్ 1 వ తేదీన విద్రో హ దినం నల్లబ్యాడ్జీలతో నిరసన..సెప్టెంబర్ 10వ తేదీన హైదరాబాద్ లో మహాధర్న చేపడుతున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో రహీం బీ, వాసవిదేవి, సుజాత, శ్రీదేవి,సింగ్య, రమేష్,శంకర్ రావు,పుల్లయ్య,రామా రావు,రాఘవరావు, బి.నాగేశ్వరరావు,బి.నరసింహారావు,రవిలాల్, వెంకట నరసయ్య,రవికిరణ్, నరసింహారావు, సునీత,కుమారస్వామి,హీరాలాల్,భగవాన్ దాస్,శశికళ సునీత సోనాబాయి,వేణు, రమేష్ ,నరసింహారావు,ఝా న్సీ,రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాబురావు...

కొణిజర్ల ఆగస్టు 20 ప్రభాత వార్త:

రాష్ట్ర మానవ హక్కుల పరిరక్షణ సంస్థ హెచ్ఆర్సీపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, డాక్టర్ ఎం బాబురావును నియమిస్తూ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఎస్ఆర్సిపిఐ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సింగమాల వెంకట రమణయ్య ఉత్తర్వులు జారీ చేసి ఆర్డర్ కాపీని అందజేసినట్లు గురువారం వెల్లడించారు. బాబురావు గతంలో మానవ హక్కుల పరిరక్షణ సంస్థలో రాష్ట్ర కార్యదర్శిగా పని చేసిన నేపథ్యం లో తదుపరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పిస్తూ నియమించినట్లు తెలిపారు. సామాన్య స్థాయి నుండి అంచెలంచెలుగా అనేక పదవులు తమను వరించటం తమకెంతో సంతోషంగా ఉం దని చెప్పారు. నిరుపేద రైతు కూలి కుటుం బంలో సింగరాయపాలెం గ్రామంలో చిన్న పెద్దలు పిచ్చమ్మ దంపతులకు జన్మించటం వారు పడినటువంటి శ్రమ కష్టం ఫలితంగా ఈనాడు వారిచ్చినటువంటి అవకాశంతో ఈనాడు ఇటు వంటి అవకాశాలు పొందటానికి వరంగా లభిం చింది చెప్పారు. గతంలో అనేక సేవా కార్యక్ర మాలు, స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టి ఎందరో అనాథలకు నిరుపేద విద్యార్థులకు వృద్ధులకు మానసిక వికలాంగులకు బ్లైండ్ డెఫెండమ్ వంటి ఎందరికో తమ వంతు సహకారంతో తమకున్న శక్తి మేర సహాయ సహకారాలు అందించిన విష యాన్ని బాబురావు తెలియజేశారు. ఈ నేప థ్యంలో సీనియర్ జర్నలిస్టుగా 24 సంవత్స రాలుగా పని చేస్తున్నటువంటి సందర్భంలో తమకు ఎన్నో జాతీయ అవార్డులు డాక్టరేట్లో అందుకునే అవకాశం లభించిందని చెప్పారు. మాజీ రాష్ట్రపతి స్వర్గీయ ఏపీజే అబ్దుల్ కలాం, మదర్ తెరిసా, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహనీయుల యొక్క జాతీయ అవార్డులు తోపాటు అమెరికా కాలి



ఫోర్నియా ఇండియా సంయుక్త యూనివర్సిటీల ఆధ్వర్యంలో చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనై జేషన్ ద్వారా డాక్టరేట్ పట్టాను అందు కున్న విషయాన్ని తెలియజేశారు. రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు తమకు ఇంతటి అవకాశం కల్పించినటువంటి సంస్థలకు మేలు చేసే విధంగా కష్టపడి పనిచేసి మరింత ముందుకు సాగుతానని తెలియజేశారు. తమకు ఈ పదవిని అప్పగించినటువంటి జాతీయ అధ్య క్షులు సింగమాల వెంకట రమణయ్య, రాష్ట్ర చైర్మ న్ డాక్టర్ కిషోర్ కుమార్ రాష్ట్ర కమిటీ బృందానికి జిల్లా కమిటీలకు తమ ధన్యవాదాలు తెలిపారు.




# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



కారేపల్లి ఆగస్టు 20 ప్రభాతవార్త

కంప్యూటర్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి నేడు దేశానికి దిక్సూచి అయిన రాజీవ్ గాంధీ ప్రజల మదిలో స్థిర స్థానాన్ని పొందారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు కాంగ్రెస్ నేతలు అన్నారు. కారేపల్లి లో గురువారం స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు రాజీవ్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నేతల కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు . స్థానిక ప్రభుత్వాలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారతకుకృషిచేసిన వ్యక్తి అని కొనియాడారు.రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకురాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి గ్రామ స్వరాజ్యానికి బాటలు వేసిన అసలు సిసలైన గాంధీయవాది రాజీవ్ గాంధీ అని, దేశంలో ఎలక్ట్రానిక్, సమాచార విప్లవానికి ఆయనే శ్రీకారం చుట్టారు అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమలరావు అడ్డగోడ ఐలయ్య వాణిజ్య విభాగం నాయకులు సురేందర్ మణి యార్ భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచ్ హీరాలాల్ యువజన నాయకులు వినోద్ కారేపల్లి టౌన్ అధ్యక్షుడు పోలగాని శ్రీనివాసరావు యాకూబ్ దేగల ఉపేందర్ తాజుద్దీన్ గుగులోత్ భీముడు ఆదేర్ల రాములు సక్రు నాయక్ ఎండి అనీఫ్ తాజుద్దీన్ షరీఫ్ సంగు నాగయ్య ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వీరన్న జన్మదిన వేడుకలు

కారేపల్లి: ఆగస్టు 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని భిక్య తండా గ్రామానికి చెందిన గిరిజన యువ నాయకుడు, మండల సుపరిచితుడు, మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ శాలువా కప్పి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కారేపల్లి లో మంగళం కంపెనీ డైరెక్టర్ రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండల ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, సర్పంచ్ లు బానోత్ రాందాస్, బానోత్ హీరలాల్, భూక్య లక్ష్మణ్, నాయకులు హన్మకొండ రమేష్, జవ్వాజి శ్రీను, పిల్లి వెంకటేశ్వర్లు, భూక్య రాంకిషోర్ నాయక్, గుగులోత్ హారు, బానోత్ కోటి, నాగేంద్ర, హరి, కుమార్, జూలూరుపాడ్ నాయకులు బాధవత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీను అంత్యక్రియల ఆర్థిక సహాయం

కామేపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం టేకుల తండా లో అనారోగ్య కారణాలతో మృతిచెందిన లకావత్ శ్రీను (32) అంత్యక్రియల నిమిత్తం స్థానిక ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సపావట్ కిషన్ రూ.5000 ను ఆర్థిక సహాయంగా వారి కు టుంబ సభ్యులకు గురువారం అందజేశారు.సర్పంచ్ జరపలా రెడ్డి,ఉపసర్పంచ్ నందా,మాజీ సర్పంచ్ మాన్సింగ్,రాంబాబు చిన్న,సర్మన్,నరేష్ ల చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందజేశా రు.శ్రీను మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కు టుంబానికి ఉపాధ్యాయుడి కిషన్ తో పాటు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు,మాజీ ప్రజా ప్రతినిధులు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు . బాధిత కుటుంబానికి అండగా ఉంటామని పే ర్కొన్నారు.శ్రీను మృతి తీరని లోటు అని అన్నా రు.శ్రీను మృతితో నాటి రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడా కారుడిని కోల్పోయామని అన్నారు.

# పలువురుని పరామర్శించిన మంత్రి పొంగులేటి

సత్తుపల్లి ఆగస్టు 20 ప్రభాతవార్త



సత్తుపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు కుటుంబాల వారిని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలోని పలువురిని గురువారం పరామర్శించారు. కాకర్లపల్లి రోడ్లో నివాసం ఉంటున్న కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సమాచారం తెలుసుకొని మంత్రి పొంగులేటి స్వగృహానికి వెళ్లి ఆయన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే పట్టణంలోని సీఎస్ఐ చర్చి రోడ్డులో నివాసం ఉంటున్న నియోజకవర్గ ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు అరవపల్లి సందీప్ గౌడ్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా ఆయన స్వగృహానికి వెళ్లి మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి వారిని ఓదార్చారు. అలాగే పట్టణంలోని మున్సిపల్ కౌన్సిలర్ తోట సుజలా రాణి గణేష్ స్వగృహంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలను కలుసుకొని మంత్రి పొంగులేటి ముచ్చటించారు. వారి వెంట మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహనా కమల్ పాషా, బొంతు సుమలత వేణు, మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గాదె చెన్నారావు, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపుశ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, విరివాడ నాగభూషణం, పలువురు కౌన్సిలర్సు ఉన్నారు.






## గురుకులంలో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు

కల్లూరు,ఆగష్టు 20, ప్రభాతవార్త



కల్లూరు గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల మరియు కళాశాలలో ఐదోవ తరగతి, ఆరో తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్లకు భర్తీ కొరకు 22వ తేదీ ఉదయం కళాశాల ఆవరణలో 11 గంటల నుంచి నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ కనకదుర్గ తెలిపారు. హాజరయ్యే విద్యార్థులు తమ వెంట కులము ఆదాయము చదువు సర్టిఫికెట్ ఆధార్ జనన ధ్రువీకరణ పత్రము టెన్త్ ఇంటర్ పాసైన సర్టిఫికెట్లను తీసుకొని రావాలని వారే అర్హులని పేర్కొన్నారు.

## మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

సత్తుపల్లి ఆగస్టు 20 ప్రభాత వార్త



భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ ,వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహనా కమల్ పాషా, బొంతు సుమలత వేణు, ఏఎంసీ చైర్మన్దోమఆనందబాబులు కేక్ కట్ చేసి పలువురికి మిఠాయిలు పంచిపెట్టి స్వర్గీయ రాజీవ్ గాంధీకి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి సుబ్బారెడ్డి, గాది చెన్నారావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్,ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు సందీప్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, ఇరువాడ నాగభూషణం, పలువురు కౌన్సిలర్సు కాంగ్రెస్ నాయకులు హాజరైన వారిలో ఉన్నారు.

## వేంసూరు లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

వేంసూర్,ఆగష్టు 20,ప్రభాతవార్త.



సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద ఆదేశాలతో వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల.సోమిరెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి,సర్పంచులు కనమాల ఆంధ్రయ్య యండి పక్రృధిన్, పొట్లపల్లి శ్రీదేవి భాను పెద్ద గౌన్ల ధర్మరావు,కనమతిరెడ్డి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి యర్రా సత్యనారాయణ,ఒగ్గు కరుణాకర్ రెడ్డి వంట్లా చంటి వైస్ సర్పంచులు మందపాటి వెంకటరెడ్డి,గన్నేణు సురేష్ మందపాటి రాఘవరెడ్డి మాజీ ఎంపిటిసిలు నాగులు,మట్టా ప్రసాద్ మాజీ సర్పంచ్ లు మేడా వెంకటేశ్వర రావు, ఈశ్వర చారి దాసరి క్రృష్ణారెడ్డి,జగన్ మోహన్ రెడ్డి జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి పుల్లారావు,ఒగ్గు సత్యనారాయణ రెడ్డి,గొర్ల మాధవ రెడ్డి రామిరెడ్డి మల్లెలి నరసింహస్వామి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కట్టా అశోక్,బిసి నాయకులు శివ, లచ్చన్నగూడెం గ్రామ శాఖ మారేశ్వరరావు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

కల్లూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త:



భారత మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని కల్లూరు మండలం నారాయణపురంలోని మంత్రి స్వగృహంలో గురువారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐడీసీ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, కల్లూరు మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, పెద్దబోయిన శ్రీనివాసరావు తదితరులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ దేశంలో ఆధునిక సాంకేతికతకు బాటలు వేసిన దూరదృష్టి కలిగిన నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించడంతో పాటు దేశ అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించేందుకు ఆయన చేసిన కృషి దేశానికి ఎంతో మేలు చేసిందన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, యువతకు ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేశాయని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని మంత్రి అన్నారు. పొంగులేటి యూత్ నాయకులు యాస శ్రీకాంత్, కౌన్సిలర్లు దాసరి సుధారాణి, బీరెల్లి మాధవ్, శీలం కృష్ణారెడ్డి , జిల్లెల్ల భాస్కర్ రెడ్డి, నోటి కృష్ణారెడ్డి, కర్ణాటి అప్పిరెడ్డి, కె.వి, రవి పలువురు నాయకులు, కార్యకర్తలు, పొంగిలేటి అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్త ఆటోల బంద్ ను జయప్రదం చేయండి

పెనుబల్లి, ఆగష్టు 20, ప్రభాతవార్త




ఆగస్టు 24 న రాష్ట్రవ్యాప్త ఆటోల బంద్ ను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు కోరారు.స్థానిక వియం బంజర్ సెంటర్లో కొత్తగూడెం రోడ్డు ఆటో అడ్డాలో కార్మికుల సంబంధించి బంద్ జయప్రదం చేయాలని పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం జే పుల్లారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో చలమాల విఠల్ రావు మాట్లాడుతూ ఈనెల 24వ తారీఖున జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర బందును జయప్రదం చేయాలని, ఆటో రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని, ఆర్టీసీ యాజమాన్యానికి ఎలక్ట్రికల్ ఆటోలు ఇవ్వాలనే ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని, ఈ డిమాండ్స్ సాధన కోసం జేఏసీ ఆధ్వర్యంలో 24 వ తారీకు జరిగే బందును జయప్రదం చేయలేని అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు చిట్టి మొదల కృష్ణ,నల్లమల్ల అరుణ్ ప్రతాప్, ఆటో వర్కర్స్ యూనియన్ బాధ్యులు ఎస్కే బాజీ ఎం. విజయ్, వి. శ్రీనివాస్, ఆర్. వెంకటేశ్వరావు,జే. వెంకటేశ్వరరావు, మిద్దె శ్రీను, పూదూరి.చంటి, నాగేశ్వరావు, ఆర్. సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఇబ్బందులు తీర్చిన మంత్రి పొంగులేటి

కల్లూరు,ఆగష్టు 20, ప్రభాతవార్త



రెవెన్యూ గృహ నిర్మాణ పౌర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం నారాయణపురం గ్రామం వచ్చినప్పుడు యూరియా కట్టల ఈ యాప్ లో రైతులు పడే ఇబ్బందులను వివరించి జిల్లా యూనిట్ గా కాకుండా మండలం యూనిట్ గా యాప్ ఏర్పాటు చేస్తే రైతు ఇబ్బందులు తొలిగిపోతాయని వినతి పత్రం ఇవ్వగా వెంటనే స్పందించి జిల్లా యూనిట్ గా కాకుండా మండలం యూనిట్ గా ఈ యాప్ లో రైతులు మందు కట్టలు బుక్ చేసుకునే విధంగా ఏర్పాటు చేసినందుకు జిల్లా రైతులు మరియు ముఖ్యంగా కల్లూరు మండల రైతుల తరఫున మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

## మూతబడిన పాఠశాలలను తెరిపించాలి



**తిరుమలాయపాలెం ప్రభాత వార్త ఆగష్టు 20**

మండలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై గత పది రోజులుగా సిపిఎం సర్వే నిర్వహించిందని . సర్వేలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని గురువారం ఎంఈఓ బాబు కి వినతి పత్రం సమర్పించింది. ఈ సర్వే లో ప్రధాన సమస్యలు అజ్మీర తండా జోగుల పాడు వాంకుడో తండా మంగలి బండ తండా రావి చెట్టు తండా గ్రామాల్లో స్కూళ్లను మూసి వేశారని,. కొన్ని స్కూళ్లలో విద్యార్థులు ఉన్నప్పటికీ స్కూళ్ళు మూసివేయడం దారుణమన్నారు. విద్యార్థులు ఉన్న స్కూలు అజ్మీర తండాలో మూసిన స్కూల్ ను వెంటనే ప్రారంభించి పేద విద్యార్థులను ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను డిమాండ్ చేశారు. విద్యార్థులు ఎక్కువగా ఉన్న చోట టీచర్ల సంఖ్యను పెంచాలని విద్యార్థులు తక్కువ ఉన్న చోట ఉపాధ్యాయులను ఎక్కువ ఉన్న స్కూళ్లకు పంపించాలని . స్కూల్స్ తెరిచి నెలలు కావస్తున్న యూనిఫాం పంపిణీ చేయకపోవడం అన్యాయమన్నారు. సమస్యలతో కూడిన మెమోరాండాన్ని ఎంఈఓకు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ు మెరుసుల వెంకటేష్ కామల్ల సునీల్ కొమ్ము నాగేశ్వరరావు సిహెచ్ నాగన్న గోపోజి రవి పి.క్రాంతి ముత్తయ్య రాము తదితరులు పాల్గొన్నారు.

## బాలరాముడు పంచలోహ విగ్రహానికి ప్రత్యేక పూజలు

**నేలకొండపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:**



హైదరాబాద్ కు చెందిన శ్రీనివాసశర్మ అనే రామభక్తుడు బాల రాముడు పంచలోహ విగ్రహంతో భక్తరామదాసు ధ్యాన మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్య లోని తెలుగు భక్తులకు రామభక్తుడు శ్రీనివాసశ ర్మనిత్య అన్నదాన కార్యక్రమం ను నిర్వహిస్తున్నారు. అదే విధంగా ఈ క్రమంలోనే ప్రచార నిమిత్తం దేశంలో పలు దేవాలయాలను ఆయన సందర్శిస్తున్నారు. దీంట్లో భాగంగా నేలకొండపల్లి లోని భక్తరామదాసు పుట్టిన గడ్డ పై ఉన్న భక్త రామదాసు ధ్యాన మందిరం ఆవరణలో ఉన్నటు వంటి రామదాసు కాంస్య విగ్రహం మాదిరిగానే అయోధ్య లో ఏర్పాటు చేయించేందుకు విగ్రహంను పరిశీలించేందుకు ఆయన వచ్చారు. అయోధ్య నుంచి 27 కిలోల బాల రాముడు పంచలోహ విగ్రహం ను ఆయన ఇక్కడికి తీసుకొచ్చారు. ఆ విగ్రహం తో మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలరాముడు విగ్రహంను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా రామభక్తుడు శ్రీనివాసశర్మ మాట్లాడుతూ తాను తెలుగు రాష్ట్రాల భక్తులకు నిత్య అన్నదానం ను నిర్వహిస్తున్నానని పేర్కొన్నారు. అయోధ్య లో నూతనగా నిర్మించనున్న దేవాలయం లో రామదాసు విగ్రహంతో పాటు, వాగ్గేయకారులైన అన్నమయ్య, త్యాగరాజు విగ్రహాల ను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో దేవాలయాలు సంచరిస్తున్నట్లు తెలిపారు. అయోధ్య లో నిత్య అన్నదానం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు ధ్యానం మందిరం అర్చకులు సౌమిత్రి రమేష్, నేలకొండపల్లి మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, నాయకులు మల్లెబోయిన గోవిందరావు సూరేపల్లి జ్ఞానరత్నం తదితరులు పాల్గొన్నారు.

## రూపారెడ్డి హత్యకు నిరసన ర్యాలీ

**నేలకొండపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:**

నల్లగొండ జిల్లాలో స్కూల్ ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యకు నిరసనగా గురువారం నేలకొండపల్లి నందు ప్రవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. మృతురాలు రూపారెడ్డి చిత్రపటంకు వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం సంఘం నాయకులు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. హత్య కు నిరసనగా శుక్రవారం పాఠశాల లను బంద్ చేయనున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాల యాజమాన్యం సంఘం ప్రతినిధులు కనపర్తి నాగేశ్వరరావు, మిక్కిలి జోసెఫ్, మరియప్రసాద్, నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక భారతానికి దార్శనికుడు రాజీవ్



**నేలకొండపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:**

ఆధునిక భారతావనికి మార్గం చూపిన గొప్ప దార్శనికుడు రాజీవ్ గాంధీ అని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు గురువారం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటంకు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీతారాములు మాట్లాడుతూ ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి, సాంకేతిక విద్యను అందుబాటులోకి తెచ్చిన స్ఫూర్తి ప్రదాత రాజీవ్ గాంధీ అని ఆయన చెప్పారు. దేశ సమగ్రత కోసం ప్రాణ త్యాగం చేసిన మహానేత రాజీవ్ గాంధీ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, మామిడి వెంకన్న, జెర్రిపోతుల సత్యనారాయణ, చెరుకు రంగయ్య, అనంత సత్యనారాయణ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ పాదయాత్రను జయప్రదం చేయండి.



**తిరుమలాయపాలెం ప్రభాత వార్త ఆగష్టు 20.**

జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేయాలనే డిమాండ్‌తో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్-హెచ్ 2843) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి పాదయాత్ర చేపట్టనున్నట్లు సంఘ నియోజకవర్గ నాయకులు యాస లక్ష్మారెడ్డి, ఎన్.డీ కర్ర , పెండ్ర అంజయ్య లు తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో వారు వివరాలను వెల్లడించారు.జర్నలిస్టు షోయబుల్లాఖాన్ వర్ధంతి రోజున, ఆయన స్వస్థలం సుబ్లేడు గ్రామం నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుందని తొలిరోజు సుబ్లేడు నుంచి తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ కేంద్రాల వరకు యాత్ర కొనసాగుతుందని చెప్పారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలోని మండల కేంద్రాలను కలుపుతూ సుమారు 15 రోజుల పాటు పాదయాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ పాదయాత్ర ఏ రాజకీయ పార్టీకి, ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు ఇచ్చిన హామీని ప్రభుత్వానికి గుర్తు చేయడంతో పాటు సమస్య పరిష్కారానికి కృషి చేయడమే పాదయాత్ర ఉద్దేశమన్నారు. యాత్రను రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పోలేపొంగు నాగరాజు, భూక్య రాజేష్, కామల్ల వీర య్యతదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ దరఖాస్తులను సత్వరమే ఆన్లైన్ లో నమోదు చేయండి

**నేలకొండపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త:**

పింఛన్ కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు వివిధ గ్రామ పంచాయతీల నుంచి వచ్చిన దరఖాస్తుల పై పంచాయతీ కార్యదర్శులతో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ యం.యర్రయ్య మాట్లాడుతూ మండలం లోని ఆయా గ్రామాల నుంచి వచ్చే ప్రతీ దరఖాస్తును వెంటనే ఆన్లైన్ చేయించాలని సూచించారు. ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిశీలించాలని ఆయ నఆదేశించారు. పింఛన్ ల కోసం దరఖాస్తు లు చేసుకోవాలని ప్రజలకు వివరించాలని సూచించారు. ఆన్లైన్ నమోదులో నిర్లక్ష్యం చేయవద్దని చెప్పారు. ఈ నెల చివర వరకు దరఖాస్తులు స్వీకరించాలని ఆయన చెప్పారు. సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలను అప్రమతం చేయాలని అన్నారు. తాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం..



**కూసుమంచి, ఆగష్టు 20 (ప్రభాతవార్త ) :**

దివంగత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం అని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, రాజీవ్ చౌక్ నందు రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ంండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకట రెడ్డి, నాయకులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల వివిధ గ్రామాల సర్పంచులు, డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు నూతనంగా ఎన్నికైన గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఐటీడీఏ వెంటనే ఏర్పాటు చేయాలి



**కూసుమంచి, ఆగష్టు 20(ప్రభాతవార్త ) :**

జిల్లాలో గిరిజనుల సమగ్ర అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ)ను ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. గురువారం కూసుమంచిలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంతో పాటు ఖమ్మం జిల్లాలోని గిరిజన తండాలు, గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందితేనే జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఐటీడీఏ ఏర్పాటు చేస్తే గిరిజన ప్రాంతాల్లోని సమస్యలను ప్రత్యేకంగా గుర్తించి నిధులు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 7న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించనున్నట్లు వీరభద్రం తెలిపారు. గిరిజన సంఘం రాష్ట్ర 4వ మహాసభలు సెప్టెంబర్ 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లోని సంతోష్‌నగర్‌లో జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తోటకూరి రాజు, తెలంగాణ గిరిజన సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి మూడ్ గన్యా నాయక్, జిల్లా నాయకులు బాదావత్ శ్రీనివాస్, గుగులోత్ నాగేశ్వరరావు, గుగులోత్ గబురు నాయక్, లావుడ్యా రామానాయక్, తేజవత్ రాజు నాయక్, బానోత్ వెంకన్న, తేజవత్ కృష్ణ, వీరు, సింహాద్రి, నరేష్, నరేష్, వీరన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల్లో అధికారుల తనిఖీలు

**తిరుమలాయపాలెం ప్రభాత వార్త ఆగష్టు 20.**

తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి,సోలిపురం,సుబ్లేడు చౌక ధరల దుకాణాలను ఖమ్మం జిల్లా డీసీఎస్ఓ చందన్ కుమార్,డీటీసీఎస్ విజయబాబు తనిఖీ చేశారు.మూడు నెలల బియ్యాన్ని నిర్ణీత సమయంలో లబ్ధిదారులకు పంపిణీ చేయాలని,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. రేషన్ షాపులను సమయపాలనతో తెరిచి ఉంచాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని అధికారులు హెచ్చరించారు.



జన నాయకుడు..

# కొత్తగూడెం కాంగ్రెస్‌కు కరువు

## డొల్లగా మారిన నాయకత్వం

**క్యాడర్‌కు అండగా నిలిచే బలమైన నాయకత్వం కోసం శ్రేణుల ఎదురుచూపు**

**నీరుగారుతున్న కార్యకర్తల మనోధైర్యం**

**ఇదే పరిస్థితి కొనసాగితే క్యాడర్ చెదిరిపోయే ప్రమాదం..!**



**కొత్తగూడెం, ఆగష్టు 20 ప్రభాతవార్త**

**కొత్తగూడెం కాంగ్రెస్‌కు ఇప్పుడు కావాల్సింది పదవుల నాయకత్వం కాదు... ప్రజల్లో తిరిగే జనాయకత్వం" అనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో బలంగా వినిపిస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా పేరొందిన కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రస్తుతం నాయకత్వ లోటు స్పష్టంగా కనిపిస్తోందనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ప్రజా సమస్యలపై పోరాడే, కార్యకర్తలకు అండగా నిలిచే, పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ముందుకు నడిపించే బలమైన నాయకుడు లేకపోవడంతో కాంగ్రెస్ క్యాడర్‌లో తీవ్ర నిరుత్సాహం నెలకొంది. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ కోసం రాత్రింబవళ్లు శ్రమించిన కార్యకర్తలు, ఇప్పుడు తమ సమస్యలను వినే నాయకుడు కూడా లేడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకత్వం కాకుండా, ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉండే, కార్యకర్తల కష్టసుఖాల్లో భాగస్వామ్యమయ్యే జనాయకత్వం అవసరమని వారు కోరుతున్నారు.**

### ప్రజల్లోకి వెళ్లని నాయకత్వం..!

ప్రస్తుతం ఉన్న కొందరు నాయకులు ప్రజా సమస్యల కంటే వ్యక్తిగత వ్యాపారాలు, సెటిల్‌మెంట్లు, స్వప్రయోజనాలపైనే ఎక్కువ దృష్టి పెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ పథకాల అమలు, పార్టీ బలోపేతం, గ్రామస్థాయి కమిటీల నిర్మాణం, యువతను ఆకర్షించడం, కొత్త నాయకత్వాన్ని తయారు చేయడం వంటి అంశాలు పూర్తిగా పక్కన పడిపోయాయని కార్యకర్తలు అంటున్నారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేయడం, ప్రభుత్వ వైఫల్యాలను సరిదిద్దడం, బాధితులకు అండగా నిలవడం వంటి కార్యక్రమాలు లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ప్రభావం కోల్పోతుం దనే ఆందోళన వ్యక్తమ వుతోంది.

### కార్యకర్తలే పార్టీ బలం... కానీ వారిని పట్టించుకునేది ఎవరు..?

కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక కార్యకర్తలేనని చెప్పుకునే నాయ కత్వం, ఇప్పుడు అదే కార్యకర్తలను విస్మరిస్తోం దనే అభిప్రాయం వ్యక్తమ వుతోంది. ఏ చిన్న సమస్య వచ్చినా ఆదుకునే నాయకుడు లేకపోవడంతో అనేక మంది కార్యకర్తలు నిరాశకు గుం"వుతున్నారు. "మాకు పదవులు అవసరం లేదు. మా వెంట నడిచే నాయకుడు కావాలి. కష్టాల్లో ఉన్న ప్పుడు 'నేనున్నా'అని ధైర్యం చెప్పే నాయకుడు కావాలి" అనేది ప్రస్తుతం కాంగ్రెస్ శ్రేణుల ప్రధాన డిమాండ్‌గా మారింది.

### మిత్రపక్షాల ఆధిపత్యం.. కాంగ్రెస్‌లో పెరుగుతున్న ఆందోళన

కొత్తగూడెం రాజకీయాల్లో మిత్రపక్షాల ప్రభావం పెరుగుతుండగా, కాంగ్రెస్ పార్టీ స్వతంత్ర బలాన్ని కోల్పోతుందనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగా అందడం లేదు, గ్రామస్థాయిలో క్యాడర్‌ను నిలబెట్టుకోవడం, పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం, యువతను ఆకర్షించడం వంటి అంశాల్లో కాంగ్రెస్ వెనుకబడుతోందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

### ఒకప్పుడు కాంగ్రెస్‌కు బలమైన చరిత్ర

కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి సుదీర్ఘ చరిత్ర ఉంది. అనేక పర్యాయాలు కాంగ్రెస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలిచి ప్రజలకు అందుబాటులో ఉన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి పార్టీకి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. అయితే, ప్రస్తుతం అలాంటి చురుకైన నాయకత్వం కనిపించకపోవడం పార్టీ శ్రేణులను కలవరపెడుతోంది.

### అధిష్ఠానం దృష్టి సారించాలంటున్న శ్రేణులు

ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌కు అండగా నిలిచిన సంప్రదాయ క్యాడర్ కూడా చెదిరిపోయే ప్రమాదం ఉందని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రజల్లో తిరిగే, యువతను ఆకర్షించే, కార్యకర్తలకు అండగా నిలిచే బలమైన యువ నాయకుడిని నియమించి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తున్నారు.



## భద్రగిరి మార్ట్ ఉత్పత్తులకు ఆన్‌లైన్ డోర్ డెలివరీ

**కొరియర్ సంస్థలు సహకరించాలి : ఐటీడీఏ పీవో బి.రాహుల్**

**భద్రాచలం, ఆగస్టు 20(ప్రభాతవార్త):** ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భద్రగిరి మార్ట్‌లో లభించే ఆర్గానిక్ నిత్యావసర సరుకులను ఆన్‌లైన్ ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వినియోగదారులకు డోర్ డెలివరీ చేసేందుకు కొరియర్ సంస్థలు సహకరించాలని ఐటీడీఏ ప్రాజెక్ట అధికారి బి.రాహుల్ కోరారు. భద్రాచలంలోని వివిధ కొరియర్ సర్వీసుల ప్రతినిధులతో గురువారం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గ్రామాల్లో చిన్నతరహా పరిశ్రమలు నిర్వహిస్తున్న గిరిజన మహిళలకు ఆర్థికంగా చేయూతనందించేందుకు గత ఏప్రిల్‌లో భద్రగిరి మార్ట్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. భద్రగిరి మార్ట్‌లో ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు, జీసీసీ ఉత్పత్తులు, గిరిజన మహిళలు తయారు చేస్తున్న న్యూట్రిషన్ ఆహార పదార్థాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సీతా రామచంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తులు ఇక్కడి ఉత్పత్తులను కొనుగోలు చేసి తమ స్వగ్రామాలకు ఆన్‌లైన్‌లో పంపించాలని కోరుతున్న నేపథ్యంలో, వాటిని సురక్షితంగా ఇంటి వద్దకే చేరవేసేలా కొరియర్ సంస్థలు సహకరించాలని సూచించారు. డోర్ డెలివరీకి సంబంధించిన చార్జీలు, ఇతర వివరాలను సోమవారం నాటికి అందజేయాలని కొరియర్ నిర్వాహకులను కోరారు. భద్రగిరి మార్ట్‌లో నాణ్యమైన, మన్నికైన ఉత్పత్తులు లభిస్తుండటంతో వినియోగదారుల నుంచి ఆదరణ పెరుగుతోందని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వినియోగదారులకు ఉత్పత్తులను సకాలంలో చేరవేసేందుకు కొరియర్ సంస్థలు భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, ఏవో సున్నం రాంబాబు, జీసీసీ మేనేజర్ జయరాజ్, ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణతో పాటు పోస్టల్ డిపార్ట్‌మెంట్, కార్గో సర్వీస్, డీటీడీసీ, ప్రొఫెషనల్ కొరియర్ సర్వీసుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి**

**సత్తుపల్లి మునిసిపల్ పరిధిలో రూ.1.83 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**సత్తుపల్లి, ఆగస్టు20, ప్రభాతవార్త**

ప్రజారోగ్యం, విద్యారంగాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యమిస్తోందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌తో కలిసి సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ. 1.83 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, పట్టణ పేదలకు నాణ్యమైన ఉచిత ప్రాథమిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఎన్టీఆర్ నగర్‌లో రూ. 1.43 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. హెల్త్ సెంటర్ కావాల్సిన వైద్యాధికారులు, సిబ్బంది నియామ కానికి చర్యలు చేపడతామన్నారు. అలాగే శివసాయినగర్‌లో రూ. 40 లక్షల నిధులతో నిర్మించనున్న మల్టీపర్పస్ మున్సిపల్ కమ్యూ నిటీ హాల్ నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజలసామాజికకార్యకలాపాలకు, శుభకార్యాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపి వసుంధర యాదవ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సీతారాం, మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, ఏఈ సురేష్, గంగారం వైద్య శాఖ అధికారి డాక్టర్ రాంశెట్టి అవినాష్ , మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహనా కమల పాషా, బొంతు సుమలత వేణు, కౌన్సిలర్స్ తోట సుజలా రాణి, బండారు శరత్చంద్ర , జగన్నాథం శీను, దూదిపాల రాంబాబు, చైర్మన్ దోమ ఆనందబాబు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, తాసిల్దార్ పున్నం సత్యనారా యణ, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని భవిరెశెట్టి సత్యవతి, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు.



# మహాలక్ష్మి మహిళలకు వరం..ఆటో డ్రైవర్లకు ఆర్థిక భారం.

**ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు ఊరట..**
**ఉచిత బస్సు ప్రయాణంతో ఆటోలకు తగ్గిన ప్రయాణికులు.**
**ఆదాయం పడిపోతుందని ఆటో డ్రైవర్ల ఆవేదన.**

.ఏన్కూరు, ఆగస్టు 20, ప్రభాత వార్త

:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం టీజీఎస్ ఆర్టీసీ మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా మారింది.ఈ పథకం ద్వారా టీజీఎస్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు..బాలికలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో నిత్యప్రయాణాల కోసం ఖర్చు చేసే డబ్బు ఆదా అవుతోందని మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు రాకపోకలు సాగించే మహిళలకు ఈ పథకం ఎంతో ఉ పయోగకరంగా మారింది.అయితే మరోవైపు మహాలక్ష్మి పథకం ప్రభావం ఆటో డ్రైవర్ల జీవనోపాధిపై పడిందని ఆ టో కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పథకం అమలులోకి వచ్చిన తర్వాత మహిళ ప్రయాణికుల్లో చాలా మం ది ఆటోలను ఆశ్రయించడం తగ్గడంతో తమ రోజువారి ఆదాయం గణనీయంగా పడిపోయిందని వారు చెబుతున్నా రు.గతంలో ఆటోలను ఆశ్రయించిన మహిళ ప్రయాణికుల్లో చాలామంది ప్రస్తుత ఉచిత బస్సు ప్రయాణం వైపు మొ గ్గ



చూపడంతో ఆటోలకు గిరాకి తగ్గిందని వారు చెబుతున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్లు ఇదే సమస్యను ప్ర స్తావిస్తూ తమ ఆదాయం గణనీయంగా తగ్గిందని..ఆవేదన వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. ప్రయాణికుల సంఖ్య తగ్గడంతో ఆదాయానికి గండి..ఏనుకూరు మండలంలోని ఆటో డ్రైవర్లు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి..మండలానికి రాకపోకలు సాగించే మహిళలు..గతంలో ఎక్కువ గా ఆటోలను వినియోగించేవారు అని ఆ టో డ్రైవర్లు చెబుతున్నారు.ప్రస్తుతం ఉచిత బస్సు సౌకర్యం అందుబాటు ఉండటంతో..బస్సుల వైపు మొగ్గు చూప డంతో ఆటోలలో ప్రయాణికుల సంఖ్య తగ్గిందని అంటున్నారు.పెరిగిన ఖర్చులు..తగ్గిన సంపాదన ఇప్పటికే పెట్రో లు..డీజిల్ ధరలు..వాహనాల నిర్వహణ ఖర్చులు..మరమ్మతులు..ఫైనాన్స్ వాయిదాలు..వంటి భారాలతో ఇబ్బం దులు పడుతున్నామని ఆటో డ్రైవర్లు పేర్కొంటున్నారు.ప్రయాణికులకు తగ్గడంతో రోజువారి ఆదాయం మరింత తగ్గడంతో కుటుంబ పోషణ కష్టంగా మారుతుందని వాపోతున్నారుమహిళలకు మాత్రం పథకం వరం..మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఉచితంగా బస్సులో ప్రయాణించే అవకాశం పొందడం వలన కుటుంబాలపై ర వాణా ఖర్చు తగ్గిందని మహిళలు చెబుతున్నారు.ఉద్యోగాలు..వైద్యం..విద్య..మార్కె ట్ పనుల కోసం దూర ప్రాం తాలకు వెళ్లే మహిళలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందని పేర్కొంటున్నారు.ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి..మహిళలకు ప్రయోజనం చేకూర్చే పథకాన్ని తాము వ్యతిరేకించడం లేదని..అయితే దాని ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో కార్మికుల జీవనోపాధిని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని డ్రైవర్లు కోరుతున్నా రు.ఆటో కార్మికులకు ఆర్థిక సహాయం..రాయితీలు..ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తు న్నారు.మహిళలకు వరంగా మారిన మహాలక్ష్మి పథకం.. ఆటో కార్మికులకు మాత్రం జీవనోపాధి సమస్యగా మారిందని..ప్రభుత్వం రెండు వర్గాల ప్రయోజనాలనుసమతుల్య ము చేసే చర్యలు చేపట్టాలని ఆటో డ్రైవర్లు కోరుతున్నారు.

# అశ్వాపురం పీహెచ్‌సీలో సిబ్బంది శ్రమదానం.



అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 20:

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కాకుండా, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) సిబ్బంది శ్రమదానం చేపట్టారు.పీహెచ్‌సీ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త, పిచ్చిమొక్కలు, ఇతర వ్యర్థాలను తొలగిస్తూ సిబ్బంది స్వయంగా శ్రమించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు,వారి సహాయకులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సిబ్బంది తెలిపారు.పరిశుభ్రమైన పరిసరాలు, ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అనే సందేశంతో సిబ్బంది చేపట్టిన శ్రమదానం కార్యక్రమ పలువురు ప్రశంసలు తెలిపారు.

# ఫారం ఫాండ్ కు శంకుస్థాపన



అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 20:

మల్లెలమడుగు గ్రామపంచాయతీలో చింతకుంట ఆవాస ప్రాంతంలోని బృహత్ పల్లె ప్రకృతి వనం పక్కన ఫారం ఫాండ్ ఎంపీడీవో ముత్యాలరావు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ మచ్చా నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జివిబి రాంజీ నిధులు 4 లక్షల రూపాయలతో చేపట్టే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో ముత్యాలరావు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫారం ఫాండ్ నిర్మాణం చేపడుతున్నామని వారు తెలిపారు, ఈ నిర్మాణం వలన భూగర్భంలో నీటి నిల్వ జరిగి భూగర్భ జలాలు పెరిగి నీరు అడుగంటకుండా ఉంటాయని ఆ నీటి కుంటలో పశువులు జంతువులు నీళ్లు తాగుతాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కోడి వెంకన్న,కొమరం శ్రీను పద్దం రాజు,దండి రాములు ఏపీవో సీతారాములు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ అమృత ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్,బిజెపి నాయకులు రేగా కు క్షమాపణ చెప్పాలి.

## నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్

అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 20:

పినపాక నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు కు తక్షణమే క్షమాపణ చెప్పాలని పినపాక నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్నా అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. అశ్వాపురం లోని తెలంగాణ భవన్లో వారు పాత్రికేయులతో మాట్లాడుతూ పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో మా నాయకుడు కాంతారావు పై నిరాధారమైన కేసు నమోదు అయిందని, వారిని వెంటనే బిఆర్ఎస్ పార్టీ తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయనను జైల్లో పెట్టాలని అవాకులు




చవాకులు ఈ నాయకులు మాట్లాడారని,కానీ ఆయన ఎటువంటి తప్పు చేయలేదని తప్పుడు కేసులు పెట్టారని అత్యున్నత న్యాయస్థానమే క్లీన్ చిట్ ఇచ్చిందన్నారు. మీరు చేసిన ఆరోపణలు ఎటువంటి నిజం లేదని అర్థమైంది కాబట్టే అంబేద్కర్ విగ్రహం దగ్గర ఒక జిల్లా అధ్యక్షుడు అయి ఉండి బిజెపి నాయకుడు, కొంతమంది కాంగ్రెస్ నాయకులు పత్రికా మిత్రుల ముందు ప్రగల్బాలు పలికారన్నారు.మీరు చేసిన ఆరోపణలు తిరిగి వెనక్కు వస్తాయా,ఎందుకు చవక బారు రాజకీయాలు చేస్తారని ప్రశ్నించారు. ఉన్నత న్యాయస్థానం తీర్పును గౌరవించి మీరు చేసిన తప్పుడు ఆరోపణలకు క్షమాపణ చెప్పాలని,ఇకనైనా నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టి ప్రజలకు మేలు చేసే విధమైన పనులు చేయాలన్నారు.మీరు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటీ ఇంతవరకు సక్రమంగా నెరవేర్చలేదని కేసీఆర్ ఇచ్చిన పథకాలనే సరిగ్గా అమలు చేయలేక రైతుబంధు,కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్,మిషన్ భగీరథ నీళ్ల లాంటి పథకాలకు మంగళం పాడుతున్నారని,ఇకనైనా ఈ 25 నెలల్లో ప్రజలకు ఉపయోగపడే పనులు చేయవలసిందిగా హితవు పలికారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



అశ్వాపురం,ప్రభాతవార్త,

ఆగస్టు 20: స్వర్గీయ భారత ప్రధాని రాజీవ్ గాంధీ 88 వ పుట్టినరోజు సందర్భంగా అశ్వాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ అధ్యక్షతన ఓరుగంటి వీరయ్య భవనం నందు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.నాయకులు, కార్యకర్తలు నాయకులు కేక్ కట్ చేసి ఆయన సేవలు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు తో పాటు జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి ఓరుగంటి బిక్షమయ్య సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, వేములపల్లి రమేష్,గాదె ప్రతాపరెడ్డి,సర్పంచ్ లు మచ్చా నరసింహారావు, యేనిక ఉషారాణి, కలివేటి సరిత,కుంజా జాను ఉపసర్పంచ్ లు మేకల అంజిబాబు,హర్షా నాయక్, బట్టా సత్యనారాయణ, తెల్లం వీరభద్రం,సోడే వెంకటేశ్వర్లు, సామకూర వెంకన్న, మట్టా వీరభద్రారెడ్డి, గొల్లపల్లి నరేష్ కుమార్, వేముల విజయ్,తెల్లం నాగరాజు, బత్తుల శ్రీను,గుండ్రెడ్డి శ్రీనివాసరెడ్డి,మలిగిరెడ్డి రాఘవరెడ్డి, సింగం శ్రీధర్, ్బై పెద్ద గాలిబ్, గుడ్ల వెంకన్న,పద్దం రాజు, చల్లగుండ్ల వెంకట్,కోలా శశికాంత్,అండెం గంగరాజు, బచ్చలకూరి వెంకట్,ఎస్కె షారుక్ పాషా, తదితరులు పాల్గొన్నారు

# హైకోర్టు తీర్పు హర్షణీయం

## మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి

అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 20:

పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావుపై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేయడంపై బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ కోల్లు మల్లారెడ్డి హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.చెడపకురా,చెడేవు అన్న చందంగా ప్రతిపక్షల తీరును దుయ్యపట్టారు కడిగిన ముత్యంలా రేగా కాంతారావు మరింత స్వచ్ఛంగా బయటకు వచ్చారు అంటూ కొల్లు మల్లారెడ్డి వ్యాఖ్యానించారు. రాజకీయంగా రేగా



కాంతారావును ఎదుర్కోలేని వారు కేసులు, ఆరోపణలతో ఆయన ప్రతిష్ఠను దెబ్బతీయాలని ప్రయత్నించారని, అయితే నిజం ఎప్పటికైనా వెలుగులోకి వస్తుందని అన్నారు.హైకోర్టు తీర్పుతో రేగా కాంతారావుపై చేసిన ఆరోపణలకు బలం లేదనే విషయం స్పష్టమైందని,పేర్కొన్నారు.నిజాయితీగా ప్రజల కోసం నిలబడే నాయకుడిని ఎన్ని ఇబ్బందులు పెట్టినా, చివరికి న్యాయమే గెలుస్తుందని,కడిగిన ముత్యంలా రేగా కాంతారావు మరింత వెలుగొందుతారని అన్నారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడిగా రేగా కాంతారావుకు ప్రజల్లో మంచి ఆదరణ ఉందని, ఇలాంటి తీర్పులు ఆయనకు మరింత నైతిక బలాన్ని ఇస్తాయని కొల్లు మల్లారెడ్డి తెలిపారు. న్యాయస్థానంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, తప్పుడు ఆరోపణలు ఎంతకాలం నిలవవని ఆయన అన్నారు.ఈ సందర్భంగా హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ కొల్లు మల్లారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

# పరిహారం ప్రకటించాకే సర్వే ప్యాకేజీపై స్పష్టత ఇవ్వండి




బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

పరిహారం, పునరావాస ప్యాకేజీపై స్పష్టత ఇచ్చిన తర్వాతే భూముల సర్వే నిర్వహించాలని బూర్గంపహాడ్, నాగినేనిప్రోలు-రెడ్డిపాలెం గ్రామాల ప్రజలు స్పష్టం చేశారు. కరకట్ట నిర్మాణంపై గురువారం నిర్వహించిన అభిప్రాయ సేకరణ, గ్రామసభల్లో ప్రజలు తమ అభ్యంతరాలు, డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నాగినేనిప్రోలు గ్రామసభలో భూములు, ఇళ్లు, ఆస్తులకు ఎంత పరిహారం అందిస్తారో, పునరావాసం, ప్రత్యామ్నాయ స్థలాలు, ఇతర సౌకర్యాలపై ముందుగానే ప్రభుత్వం స్పష్టమైన ప్యాకేజీ ప్రకటించాలని గ్రామస్థులు కోరారు. పరిహారంపై స్పష్టత లేకుండా సర్వే చేస్తే అనుమానాలు, ఆందోళనలు నెలకొంటాయని తెలిపారు. బూర్గంపహాడ్ గ్రామసభలోనూ ఇదే అంశాన్ని మెజారిటీ గ్రామ ప్రజలు తెలియజేశారు. ముందు పరిహారం ప్రకటించాకే సర్వే ప్రారంభించాలని తేల్చిచెప్పారు. లోతట్టు ప్రాంతాల కుటుంబాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి, సురక్షిత ప్రాంతాల్లో పునరావాసం కల్పించాలని కోరారు. వరద ముప్పును దృష్టిలో ఉంచుకుని ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల అభిప్రాయాలు, డిమాండ్లు, అభ్యంతరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అధికారులు తెలిపారు. న్యాయమైన పరిహారం, సురక్షిత పునరావాసంపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చిన తర్వాతే సర్వే ప్రక్రియ ముందుకు సాగాలని ప్రజలు పట్టుబట్టారు. ఈ అభిప్రాయ సేకరణలో తహసిల్దార్ కేఆర్ కే ప్రసాద్ ఇరిగేషన్ శాఖ అధికారులు, ఇరు గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు గ్రామస్తులు ,గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి




ఖమ్మం టౌన్, ఆగష్టు 20,ప్రభాత వార్త

: సెప్టెంబర్ 28,29,30తేదీల్లో ఖమ్మం లో జరిగే అఖిలభారత మహాసభలకు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆహ్వాన సంఘం అద్యక్షులు డాక్టర్ యం యఫ్ గోపీనాథ్ కార్యదర్శి తాళ్లూరివేణుతెలిపారు.గురువారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు ప్రసంగించారు.దేశంలోని పంజాబ్, హర్యానా, పశ్చిమ బెంగాల్,ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఒరిస్సా, అస్సాం,ఆంద్ర ప్రదేశ్, తెలంగాణా తదితర 16 రాష్ట్రల నుండి సుమారు 500మంది రైతుకూలీ ప్రతినిధులు ఖమ్మం సభల్లో పాల్గొంటారని తెలిపారు.మహాసభల్లోప్రసిద్ధ వ్యవసాయ రంగనిపునులు, శాస్త్ర వెత్తలు, బుద్ధిజీవులు, ప్రజాస్వామ్య మేధావులు పాల్గొంటారనితెలిపారు.ఆఖిలబారత రైతు కూలీ సంఘం మహాసభలు ప్రారంభం రోజున సెప్టెంబర్ 28న ఖమ్మం పట్టణంలో రైతుకూలీలతో పెద్ద ప్రదర్శన, బహిరంగ సభ జరుగు తుందని తెలిపారు. రైతుకూలీలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, జలవన రుల కల్పన,రైతు పంటల గిట్టుబాటు ధర,వ్యవసాయ చట్టాల్లో ఉన్న డొల్లతనం,రైతు బీమా,రైతు రుణమాఫీ,తదితర అంశాలపై చర్చలు మహాసభల్లో జరుగుతాయని తెలిపారు. 16నెలలుగా డిల్లీ లో జరిగిన రైతు ఉద్యమం, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్పోరేట్ అనుకూల వ్యవసాయ సాగుచట్టాలను మోడీ ప్రభుత్వం వెనక్కు తీసుకున్నప్పటికీ దొడ్డి దారిన తిరిగి అమలు జరిపే కుతంత్రంకు కేంద్రం పాల్పడుతుందని అన్నారు.రైతుల గిట్టుబాటు ధర కోసం స్వామి నాదన్ కమీషన్ సిఫార్సులు అమలు జరపాలని,రైతులకు ఎరువులు పంపిణీలో సంక్లిష్టత తొలగించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.కోటేశ్వర రావు మామిడాల భిక్షపతి,మండల వెంకన్న ప్రసంగించారు .ఆహ్వానం సంఘం తరపున ప్రముఖ రచయిత ఎన్.తిర్మల్, స్పర్ష అద్యయన వేదిక బాష్కర్, న్యాయవాదులు బిచ్చాల తిరుమల రావు,,విప్లవ కుమార్, సి.బాబూరావు, యస్.పూర్ణ చందర్ రావు, రాష్ట్ర రైతుకూలీ సంఘం నాయకులు బండారి ఐలయ్య, బజ్జూరి వెంకటరామి రెడ్డి, ప్రకాష్, రాజేంద్ర ప్రసాద్,గిరి,ఖాశీం సుదర్శ న్ మోహన్ రావు, జానకి సంగక సరస్వతి పాల్గొన్నారు.

## ఆడపడుచులకు శ్రావణ శుక్రవారం

### శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పువ్వా డ

ఖమ్మం అర్బన్,ఆగస్టు20 (ప్రభాతవార్త)

పవిత్ర శ్రావణ శుక్రవారం జరుపుకునే శ్రీ వరలక్ష్మీ వ్రత పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. వరలక్ష్మీ వ్రతం మహిళలకు ఎంతో ప్రత్యేకమైనదన్నారు. వరలక్ష్మీ దేవి అనుగ్రహం అందరికీ అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలుగ చేయాలని పువ్వాడ ఆకాంక్షించారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరికీ కలగాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసులను పరిష్కరించేలా దృష్టి సారించాలి :



ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

సెప్టెంబర్ 12 న జాతీయ లోక్ అదాలత్‌ను దృష్టిలో ఉంచుకుని పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన కేసులను గుర్తించి, సంబంధిత పక్షాలతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్ లో మాట్లాడుతూ...లోక్ అదాలత్ ద్వారా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులతో పాటు రాజీకి అవకాశం ఉన్న కేసులను ఇరుప క్షాల సమ్మతితో స్నేహపూర్వకంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.పోలీస్ అధికారులు తమ పరిధిలోని కేసులను సమీక్షించి, లోక్ అదాలత్‌కు పంపించేందుకు అర్హత ఉన్న కేసులను గుర్తించాలని సూచిం చారు. సంబంధిత ఫిర్యాదుదారులు, నిందితులు మరియు ఇతర పక్షాలకు లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.పెండింగ్ కేసుల పరిష్కారంలో న్యాయ సేవా సంస్థలతో సమన్వయం చేసుకుంటూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీ మహేష్, నరసింహరావు, సిఐ సర్వయ్య పాల్గొన్నారు.

## యువతే భారతదేశం భవిష్యత్తు

ఖమ్మం వైద్య విభాగం ఆగస్టు 20 (ప్రభాతవార్త )

యువతి మన భారతదేశానికి భవిష్యత్తు అని, యువత మాలికద్రవ్యాలకు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని భారతీయ జనతా పార్టీ తెలంగాణ కార్యవర్గ సభ్యులు, ప్రముఖ వైద్య నిపుణులు శ్రీ రక్షా హాస్పిటల్ డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు(జి. వి ) అన్నారు. గురువారం స్థానిక 24 వ డివిజన్ శాంతినగర్ ప్రభుత్వ పాఠశాలలో నషాముక్త్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు పాల్గొని విద్యార్థులకు మారకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యువత మారక ద్రావ్యాలకు అలవాటు పడితే యువత తమ విలువైన జీవితాన్ని,ఆరోగ్యాన్ని, భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు.భారతదేశానికి యువతే వెన్నెము కఅని,దేశాభివృద్ధికి యువశక్తి ఎంతో అవసరమని పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటమే కాకుండా, ఇతరులను కూడా ఈ వ్యసనాల నుండి దూరంగా ఉంచేందుకు కృషి చేయాలని పిలు పునిచ్చారు.మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని, ఒత్తిడి,ఆందోళన,డిప్రెషన్ వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉందని వివరించారు.జీవితంలో ఎదురయ్యే ఒత్తిడులను సానుకూల ఆలోచనలు, యోగా, ధ్యానం,మంచి అలవాట్ల ద్వారా అధిగమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరావు, 3 హెచ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ అధ్యక్షులు ఖలీల్ అహ్మద్ గజ్జెల శ్రీనివాస్,ఆత్మకూరి నాగేశ్వరావు, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు పొలంలో ఫార్మ్ పాండ్ నిర్మాణాలు చేపట్టాలి




దుమ్ముగూడెం ప్రభాతవార్త :(ఆగస్టు 20)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా పరిషత్ సీఈవో బి నాగలక్ష్మి గురువారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు దుమ్ముగూడెం మండలం సుబ్బారావుపేట గ్రామ పంచాయితీ లోని ఉపాధి హామీ పథకంలో 202526 లో కుర్సం కాంతమ్మ పొలంలో చేపట్టిన ఫార్మ్ పాండ్ లో చేపల పెంపకం ఫార్మ్ పాండ్ గట్ల మీద ఉద్యాన వన మొక్కల పెంపకం గట్లపై కూరగాయల పెంపకం సుబ్బారావుపేట గ్రామపంచాయతీలో కుర్సం జోగయ్య పౌల్ట్రీ షెడ్ (నాటు కోళ్ల పెంపకం) కాశీనగరం గ్రామ పంచాయతీలోని జరుగుతున్న ఫార్మ్ పాండ్ పనులను ఆమె పరిశీలించారు అక్కడ పని చేస్తున్న కూలీలతో మాట్లాడుతూ వర్షాలు లేని కారణంగా ప్రతీ ఒక్కరు వరి పంట కాకుండా నీరు తక్కువ ఉపయోగంతో పండే ఆరుతడి పంటలు వేసుకోవాలని సీఈఓ సూచించారు అలానే వర్షాలు తక్కువ ఉన్న కారణంగా చిన్న వర్షాలకు పడిన వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవడానికి బి బి జి రామ్ జి నందు జలసిరి కార్యక్రమం లో ప్రతీ రైతు పొలంలో ఫార్మ్ పాండ్ నిర్మాణం చేపట్టాలని రైతులకు తెలిపారు అనంతరం పాటు లక్ష్మినగరం గ్రామపంచాయతీ కార్యాలయంలో సమగ్ర అభివృద్ధి ప్రణాళిక వివరములను రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్ రామ్ ఎంపీఓ వీరారెడ్డి పలువురు గ్రామ పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



దుమ్ముగూడెం ప్రభాతవార్త :

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని గురువారం దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలోనున్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు ఆ పార్టీ మండల అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను హరికృష్ణ కొనియాడారు రాజీవ్ గాంధీ వల్ల దేశంలో సాంకేతిక విప్లవం స్థానిక సుపరిపాలన కు పునాదులు వేశాయని ఆయన గుర్తు చేసుకున్నారు 18 సంవత్సరాల కి యువతకు ఓటు హక్కు కల్పించడం దేశంలో టెలికాం రంగం కంప్యూటర్ పరిజ్ఞానం అభివృద్ధి చెందేందుకు రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో ఎంతో కృషి చేశారని కొనియాడారు రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో చేపట్టిన సంస్కరణలు నేడు దేశ అభివృద్ధికి పునాదులు వేశాయన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## పాండురంగ భజన మందిరంలో కొనసాగుతున్న పూజలు...

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 20 ప్రభాతవార్త:



దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని శ్రీ పాండురంగ భజన మందిరం ప్రాంగణంలో శ్రీ రామలింగేశ్వర స్వామివారు, శ్రీ పార్వతీదేవి అమ్మవార్ల ఉపాలయాల ప్రతిష్ఠా కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 19 నుంచి 23వ తేదీ వరకు ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా గురువారం రెండో రోజు పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు మంగళ వాయిద్యాలతో సుప్రభాతం నిర్వహించగా, 8.30 గంటల నుంచి పంచస్థాన శాల పూజలు, ఆవాహిత దేవతా హోమాలు, మూల మంత్ర హోమాలు, అంకురారోహణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉదయం 11 గంటలకు జలాధివాసం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఈఓ, అర్చకులు, సిబ్బందితో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రకృతి వైద్యునిగా సుగుణారావు

కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త, ఆగష్టు 20:



గత మూడు సంవత్సరాలుగా ఎన్.డి.డి.వై. వైద్య విద్యను పూర్తి చేసిన కొత్తగూడెంకు చెందిన ప్రముఖ ఆల్టర్నేటివ్ థెరపిస్ట్ జి. సుగుణారావు ప్రకృతి వైద్యునిగా సర్టిఫికెట్ అందుకున్నారు. బుధవారం సాయంత్రం గుంటూరు పట్టాభిపురంలోని "టెంపుల్ ఆఫ్ హెల్త్ ఇన్స్టిట్యూట్"లో ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డా. ఎస్.కె. హుస్సేన్ చేతుల మీదుగా ఆయన ఈ సర్టిఫికెట్ ను అందుకున్నారు. గాంధీ స్మారక ప్రకృతి చికిత్సా సమితి ఆధ్వర్యంలోని గాంధీ నేషనల్ అకాడమీ ఆఫ్ నేచురోపతి (న్యూఢిల్లీ) నుండి ఈ సర్టిఫికెట్ అందజేశారు. సుగుణారావుతో పాటు కొత్తగూడెంకు చెందిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. బత్తుల కృష్ణయ్య, హైదరాబాద్ కు చెందిన డా. తూమాట్ల వెంకన్నలు కూడా సర్టిఫికెట్లు అందుకున్నారు. వీరిని అభినందించిన వారిలో పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య, పారంపర్య వైద్య మహా సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామంచి శ్రీనివాస్, ప్రధానమంత్రి మన్ కీ బాత్ లో ప్రశంసలు అందుకున్న మొక్కల రాజశేఖర్, ప్రముఖ సింగర్ వెంకటముత్యం, ప్రకృతి ఆశ్రమం సభ్యులు కె. హెచ్. ప్రసాద్, మహమ్మద్ ముస్తఫా, మొక్కల ప్రేమికులు చిన్నారులు నైనిక, రజువ, ఆఫాన్ జైది, శంకర్, దయానంద సాగర్, దశరథ్, శోభారాణి, యూసీ ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినికి రూ.20 వేల ఆర్థిక సాయం

పాల్వంచ,ఆగస్టు 20, ప్రభాత వార్త :

లయన్స్ క్లబ్ ఆఫ్ కిన్నెర పాల్వంచ ఆధ్వర్యంలో ఉన్నత విద్యకు ప్రోత్సాహంగా ఆర్థిక సహాయం అందించారు. క్లబ్ అధ్యక్షులు చేపూరి బ్రహ్మచారి ఆధ్వర్యంలో పాల్వంచలోని రాహుల్ గాంధీ నగర్‌కు చెందిన జాహ్నవి పోస్టు గ్రాడ్యుయేషన్ చదువుల నిమిత్తం రూ.20,000 విలువైన చెక్కును ఆమె తండ్రి ఈశ్వర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమని, ప్రతిభ కలిగిన విద్యార్థులకు తమ వంతు సహకారం అందించేందుకు లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు లయన్ డాక్టర్ సుధాకర్, లయన్ మామిడిశెట్టి రాజమనోహర్ పాల్గొన్నారు.



## సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం

పాల్వంచ,ఆగస్టు 20,ప్రభాత వార్త:



ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), పాల్వంచలో విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపర్చే లక్ష్యంతో "ఉద్యోగ సాధికారత కోసం సాఫ్ట్ స్కిల్స్" పేరిట పది రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ నియాజ్ పర్వీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్), ప్రథమ్ స్కిల్లింగ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణకు నర్సింహారావు శిక్షకుడిగా వ్యవహరిస్తున్నారు. మొత్తం 30 గంటల పాటు కొనసాగే ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం, ఇంటర్వ్యూ నైపుణ్యాలు తదితర అంశాలపై సమగ్ర శిక్షణ అందించనున్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులను ఉద్యోగాలకు సన్నద్ధం చేసి, వంద శాతం ఉద్యోగ నియామక లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె.మాధవి, డి.రమేష్, డాక్టర్ కొండలరావు, డాక్టర్ టి.అరుణకుమారి, పొరెల్లి శ్రీనివాస్, కోటగిరి రాంబాబు, డాక్టర్ స్వరూపరాణి, డాక్టర్ ఎన్.శ్రీదేవి, అధ్యాపకులు, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫారం పాండ్ నిర్మాణానికి శ్రీకారం

### గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

పాల్వంచ,ఆగస్టు 20, ప్రభాత వార్త :

పాల్వంచ మండలంలోని నాగారం కాలనీ-తొగ్గూడెం గ్రామపంచాయతీ పరిధిలో రైతు బానోత్ బద్రు పొలంలో 20!!20 మీటర్ల విస్తీర్ణంలో, 3 మీటర్ల లోతుతో ఫారం పాండ్ నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పి.రాజారావు మాట్లాడుతూ, ఫారం పాండ్‌ల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు చేపల పెంపకం చేపట్టే అవకాశం ఉంటుందని, తద్వారా రైతులకు వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తేజావత్ వినోద్ కుమార్, వి.బి.జి.రామ్‌జి సిబ్బంది, సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీవో పి. రాజారావు పాల్వంచ మండలంలోని తొగ్గూడెం, జగన్నాధపురం, కారెగట్టు సత్యనారాయణపురం, మందారికలపాడు, లక్ష్మీదేవిపల్లియు, ఉలవనూరు, రేగులగూడెం, చంద్రలగూడెం, మల్లారం గ్రామపంచాయతీలలో పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల ఎల్1, హాట్ హౌసస్ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, లబ్ధిదారుల వివరాలను ధృవీకరించారు. ఈ పర్యటనలో గ్రామ సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

పాల్వంచ, ఆగస్టు 20, ప్రభాత వార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం-జగన్నాథపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో గురువారం అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్దమ్మతల్లిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి, అర్చకులు, దేవస్థాన సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు

### జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘన నివాళులు అర్పించిన డిసిసి అధ్యక్షులు

ఖమ్మం ఆగస్టు 20, ప్రభాత వార్త:



జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా ఆర్టీఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ...స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని యావత్ భారతదేశ ప్రజలు సద్భావనా దివస్ గా జరుపుకుంటున్నామని" తెలిపారు. దేశంలో మత సామరస్యం, శాంతిని కాపాడటానికి రాజీవ్ గాంధీ పడిన తపన, భారతదేశంలో కంప్యూటర్లు, టెలికాం రంగం అభివృద్ధికి ఆయన తీసుకువచ్చిన ఆధునిక విధానాలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, శేఖర్ గౌడ్, పుచ్చకాయల వీరభద్రం, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, విష్ణువకుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు తుమ్మలూరి లక్ష్మీ నరసింహారావు, కిలారు అనిల్ కుమార్, బచ్చలకూర నాగరాజు, కొట్టె రాజశేఖర్, బండి మాధవరావు, గాదెల యూసీ, దామా స్వరూప, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, కొంటెముక్కల నాగేశ్వరరావు, కిలారు రమణ, కరుణాకర్ రెడ్డి , యాసిన్ నగర కాంగ్రెస్ నాయకులు దోన్ వాన్ వెంకట్రావు నాయక్, రజి భాయ్, బబ్బూరి నరేందర్, కందుల శ్రీనివాస్, చల్లా ప్రతిభారెడ్డి, పర్వత శ్రీనివాస్, రమణ, నారపోగు సుదర్శన్ ,పంది రాజు గౌడ్, నల్లమోతు రవి, ఆసిఫ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మిమిక్రి రంగంలో విశిష్ట గుర్తింపు పొందిన రమేష్ తో ఆత్మీయ భేటీ

ఖమ్మం టౌన్, ఆగష్టు 20,ప్రభాత వార్త:

మిమిక్రి రంగంలో తన ప్రతిభతో విశేషమైన గుర్తింపు పొందిన మిత్రులు మిమిక్రి రమేష్ మా స్వగృహం మామిళ్లగూడెంకు విచ్చేసి నన్ను కలువడం ఆనందంగా ఉందని పట్టణ డి సీసీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలోని వివిధ తెలుగు సంఘాల ఆహ్వానం మేరకు పలు రాష్ట్రాల్లో మిమిక్రి ప్రదర్శనలు నిర్వహిస్తూ, తన అద్భుతమైన కళతో తెలుగు ప్రజలను అలరిస్తూ, ఆనందపరుస్తున్న రమేష్ సేవలు అమోఘం అన్నారు. రమేష్ తో ఆత్మీయంగా ముచ్చటించి, ఆయన కళా ప్రయాణం, అనుభవాలను తెలుసుకున్నామన్నారు. ఇలాంటి సౌహార్ధ భేటీలు ఎల్లప్పుడూ ఆనందాన్ని పంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కోసూరి ప్రసాద్, ఉపాధ్యక్షులు ముజీబ్, ప్రధాన కార్యదర్శి, విగిగిది నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు పాల్గొన్నారు.

